జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 22 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 45 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మూడు నెలల్లోగా తేల్చాలి

**ఐఏఎస్ రజత్ అవినీతిపై విచారణ**

**కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది.

మిగతా1 2లో..

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

**కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

ఖమ్మం,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని

మిగతా 2లో..



# అణ్వాయుధాలే ప్రధాన అజెండా

## అణ్వాయుధాలను వదులుకోవాలి

- డీల్ కుదరకపోతే పరిణామాలు
- డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు
- ఇరాన్ సైనిక శక్తి బలహీనమైంది
- మా చర్యలతో బలహీనంగా తెహ్రాన్
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- ఇరాన్ నాయకత్వంతో కీలక చర్చలు!
- రెండో దఫా చర్చలే చివరి అవకాశం
- మరోమారు శాంతి చర్చలకు ఇరుదేశాలు
- పాకిస్థాన్‌కు జేడీ వాన్స్, ఖలీబాఫ్ బృందం



ఇస్లామాబాద్, ఏప్రిల్21(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితుల్లో అమెరికా స్పష్టమైన ఆధిక్యంలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ సైనిక సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందని, అమెరికా చర్యల వల్ల తెహ్రాన్ బలహీనపడిందని ట్రంప్ అన్నారు. అయితే ఆ పరిస్థితిని కొన్ని మీడియా సంస్థలు తప్పుగా చూపుతున్నాయని కూడా ఆయన విమర్శించారు. ట్రంప్ తన సోషల్ మీడియా వేదికలో చేసిన పోస్టులో, “మేం యుద్ధంలో చాలా ముందున్నాం. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. కానీ కొన్ని ఫేక్ న్యూస్ మీడియా సంస్థలు దీనిని తప్పుగా చూపిస్తున్నాయి” అని పేర్కొన్నారు. ముఖ్యంగా ది న్యూయార్క్ టైమ్స్, ది వాల్ స్ట్రీట్ జర్నల్, ది వాషింగ్టన్ పోస్ట్ వంటి సంస్థలను ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇరాన్ నౌకాదళం పూర్తిగా

మిగతా 2లో..

## ఇథనాల్ వాడకంపై దృష్టి సారించాలి

**ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలి**

**కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): భవిష్యత్‌లో 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. పశ్చిమాసియా సంక్షోభంతో ఇంధన సరఫరాలో ఆటంకాలు ఎదుర్కొంటున్నామని గుర్తుచేశారు. ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన

మిగతా 2లో..

## పాలమూరు -రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

**95శాతం ప్రాజెక్టు పూర్తయినట్లు రుజువు చేస్తే రాజీనామా**

**బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్**

హైదరాబాద్, ఏప్రిల్21(ప్రజాజ్యోతి): పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్


మిగతా 12లో..

# బదిలీలకు లైన్ క్లీయర్..

## ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు
- వచ్చే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు
- ఆన్ లైన్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ
- రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడి బదిలీ ప్రక్రియ
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఉద్యోగులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీ

**ఉద్యోగుల సాధారణ బదిలీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. మూడు సంవత్సరాలు ఒకే చోట పని చేస్తున్న వారి బదిలీలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఒకే చోట నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరి బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగులను బదిలీ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం, వితంతువులు, స్పౌజ్, కొన్ని కేటగిరీల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జనగణన విధుల్లో ఉన్న వారికి బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది.**



హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): ఉద్యోగుల సాధారణ బదిలీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. మూడు సంవత్సరాలు ఒకే చోట పని చేస్తున్న వారి బదిలీలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఒకే చోట నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరి బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగులను బదిలీ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం, వితంతువులు, స్పౌజ్, కొన్ని కేటగిరీల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జనగణన విధుల్లో ఉన్న వారికి బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు షెడ్యూలు విడుదలయింది. సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ బదిలీల మార్గదర్శకాలతో ఆర్థిక శాఖ జీవో 38 విడుదల చేసింది. మే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. ఈ ఏడాది జనవరి 1 నాటికి ఒకే చోట మూడేళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులు బదిలీకి దరఖాస్తు

మిగతా 2లో..

## మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

- ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ ఏదీ
- ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న వెల్లడి
- సమ్మె ఆలోచన విరమించండి
- చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి



హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవుతున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. సమ్మె కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలి. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన పక్రియ ఇప్పటికీ మొదలుపెట్టలేదు. కాలయాపన కోసమే విలీన కమిటీ

మిగతా 12లో..



## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

**నార్వే బృందంతో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టైనర్ నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ- నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు.

మిగతా 12లో..

## మోదీ 'ఉగ్రవాది..!!

- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- తమిళనాడులో ఖర్గే వివాదదాస్పద వ్యాఖ్యలు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేదని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే



చెన్నై,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల

మిగతా 12లో..

## బెంగాల్లో తొలిదశ ప్రచారానికి తెర

- 23న 152 నియోజకవర్గాల్లో పోలింగ్
- బైక్ ర్యాలీలపై ఇసి నిషేధం విధింపు
- తమిళనాట ముగిసిన ఎన్నికల ప్రచారం
- 23న పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

కోల్‌కతా,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల పోరుకు పశ్చిమ బెంగాల్

మిగతా 12లో..

## ఎంపీటీసీ, జడ్పీటీసీలకు సిద్ధం కండి

**కాంగ్రెస్ కార్యకర్తలకు దామోదర సూచన**

సంగారెడ్డి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి): ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశానికి మంత్రి దామోదర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మిగతా 12లో..

## ఔను.. లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

- కేసీఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు
- హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది
- కావాలనే కేసీఆర్ సభరోజు సభ పెట్టారు
- కురచ బుద్ధి చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి




హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే దిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## వాతావరణ హెచ్చరికలు గుణపాఠం కావాలి !

భగభగమండుతున్న ఎండలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. దీనికితోడు ఈ యేడు వర్షాలు కూడాతక్కువేనని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలా జరుగుతోంది. ఏటా హెచ్చరికలు వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రజలకు బాధ్యత లేకుండా పోతోంది. అదేపనిగా నదుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికి వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. బయటకు వెళితే ఎక్కడైనా చెట్టునీడ కనిపించడం లేదు. ఇకపోతే ఇప్పటికే రైతులకు ఎరువులు అందడం లేదు. నీటి పారకం తగ్గింది.వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. నీటిని సక్రమంగా వాడుకునే పద్దతులు నేటికీ అమలు కావడం లేదు. అధికంగా ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతోంది. ఒకవైపు అమెరికా యుద్ధోన్మాదం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ ఈపాటికే హెచ్చరించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే, జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చుని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. పరిస్థితులను ముందే గమనించి వచ్చే వర్షాకాలానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. సాగునీటికి అవసరమైన వర్షాలు ఎలా ఉన్నా మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందు చూపుతో ఆధారపడి ఉన్నాయి. ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వల్ల, విత్తనాలూ, ఎరువులూ సమకూర్చక పోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురవుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను గుర్తించి ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకుల సంక్ష్యం కావాలి. ఏటా ఖరీఫ్ కాలం అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా చూస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే అయినా పాలకుల దృష్టిలోపం కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కూలీల కొరత కూడా తీవ్రంగా ఉంటోంది. జనాభా అత్యధికంగా ఉన్నా రైతులకు కూలీలు దొరకడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోడంతో యువరైతులు వ్యవసాయం వదిలేస్తున్నారు. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం సమస్యగా మారింది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప- అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమాకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. సాగుకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించాలి. అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాంతంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి. ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూలతలు పొటమరిస్తున్న వేళ పాలకులు ముందుచూపుతో సాగాలి. ఇకపోత తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వేసవిలో సమస్య తీవ్రత కనిపిస్తోంది. తెలంగాణ, ఏపిల్లో ఎప్పటికప్పుడు సమస్యలను ఆకళింపు చేసుకుని సాగాలి. ఈ రెండు నెలల పాటు తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# అణ్వాయుధాలే ప్రధాన అజెండా



మొదటిపేజీ తరువాయి..

దెబ్బతిన్నదని, వైమానిక దళం కార్యకలాపాలు తగ్గాయని, రక్షణ వ్యవస్థలు కూడా బలహీనంగా మారాయని ట్రంప్ పేర్కొన్నారు. అలాగే, ఆర్థిక పరంగా కూడా ఇరాన్ రోజుకు సుమారు 500 మిలియన్ డాలర్ల నష్టం చవిచూస్తోందని ఆయన చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇరాన్‌పై అమలు చేస్తున్న ఆంక్షలు, సముద్ర నిర్బంధం కీలక పాత్ర పోషిస్తున్నాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఇక, అమెరికా ప్రతినిధుల బృందం కీలక చర్చల కోసం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుంది. ఈ బృందంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్, ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కోఫ్ ఉన్నారు. ఈ బృందం ఇరాన్ నాయకత్వంతో కీలక చర్చలు జరపనుంది. ఈ చర్చల ప్రధాన లక్ష్యం ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయించడం అని ట్రంప్ స్పష్టం చేశారు. "ఇరాన్ అణ్వాయుధాలను పూర్తిగా వదులుకోవాలి. ఇదే ప్రధాన షరతు" అని ఆయన తెలిపారు. అవసరమైతే తాను కూడా ఇరాన్ నాయకులతో ప్రత్యక్షంగా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని ట్రంప్ వెల్లడించారు. అయితే, చర్చలు విఫలమైతే పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. "ఒప్పందం కుదరకపోతే పరిణామాలు మంచివిగా ఉండవు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీంతో అంతర్జాతీయ స్థాయిలో ఈ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇరాన్ మాత్రం ఈ చర్చలపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అమెరికా విధానాలు నమ్మదగినవిగా లేవని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధిపై అమలు చేస్తున్న నిర్బంధం నేపథ్యంలో చర్చలకు రావడం కష్టమని సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంలో జరగనున్న ఇస్లామాబాద్ చర్చలు కీలకంగా మారాయి. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టారు. చర్చల కోసం ప్రత్యేకంగా రెడ్ జోన్ ఏర్పాటు చేశారు. ఇది రెండో విడత చర్చలు కావడం విశేషం. ఈ నెల 11-12 తేదీల్లో జరిగిన మొదటి విడత చర్చలు సుమారు 21 గంటలపాటు కొనసాగినా ఎలాంటి ఒప్పందం కుదరలేదు. దీంతో ఈసారి చర్చలపై మరింత ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత కాల్పుల విరమణ బుధవారం ముగియనుండగా, ఈ చర్చలు చివరి అవకాశంగా భావిస్తున్నారు. చర్చలు ఫలించకపోతే పూర్తి స్థాయి మౌలిక వసతులపై యుద్ధం జరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి, అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, ఇస్లామాబాద్ చర్చలు కీలక మలుపు తిప్పే అవకాశముంది. ఒకవైపు ట్రంప్ ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు ఇరాన్ అనుమానాలు వ్యక్తం చేస్తుండటం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది. ఈ చర్చల ఫలితం ఆధారంగా రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా మారుతుందో చూడాల్సి ఉంది. మరోవైపు పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గించేందుకుగాను, మరో రౌండ్ శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాన్ సిగ్నల్ ఇచ్చాయని ఇద్దరు రీజినల్ అధికారులు మంగళవారం తెలిపారు. పాక్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా వార్త రావడం గమనార్హం. అయితే ఈ చర్చల సమయం, తేదీకి సంబంధించి అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ కానీ ధ్రువీకరించలేదు. పైగా తమదేశాధికారులు ఎవరూ పాకిస్థాన్ చేరుకోలేదని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. కాగా, పాకిస్థాన్ నేతృత్వంలోని మధ్యవర్తులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఖలీబాఫ్ తమ బృందాలతో కలిసి బుధవారం తెల్లవారు జామునే ఇస్లామాబాద్ చేరుకుంటారని సదరు అధికారులు తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడే అధికారం లేకపోవడంతో, ఆ అధికారులు తమ పేర్లను వెల్లడించలేదు. వాస్తవానికి ఏప్రిల్ 8న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందం ఈ బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజా చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇరాన్‌తో చర్చలకు అమెరికా తరపున జేడీ వాన్స్ ప్రాతినిధ్యం వహిస్తారని ఇప్పటికే వైట్‌హౌస్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధి ఎవరో స్పష్టం చేయలేదు.పశ్చిమాసియా ఉద్రిక్తల సమయంలో హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు సాధించింది. అందుకే ఇరాన్ హర్మూజ్‌పై పట్టును సడలించేలా ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించింది. ప్రపంచంలోని 20 శాతం ముడి చమురు, సహజ వాయువు ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. కానీ దీనిపై ఇప్పుడు ఇరాన్ నియంత్రణ ఉండడంతో వారి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వాస్తవానికి యుద్ధానికి ముందు ఈ జలసంధి అంతర్జాతీయ షిప్పింగ్‌కు పూర్తిగా అందుబాటులో ఉండేది. మళ్లీ అదే పరిస్థితి రావాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు.

## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

మొదటిపేజీ తరువాయి..

కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి



పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ఎ÷-లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# బదిలీలకు లైన్ క్లియర్..



మొదటిపేజీ తరువాయి..

చేసుకోవచ్చు. గతేడాది డిసెంబరు 31 నాటికి ఒకే చోట నాలుగేళ్లు పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది మే 31లోగా ఉద్యోగ విరమణ చేసే వారికి స్వచ్ఛందంగా కోరుకుంటే తప్ప బదిలీలు ఉండవు. ఒకే కేడర్ లో 40 శాతానికి మించి ఉద్యోగును బదిలీ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. బదిలీల్లో పలు కేటగిరీలకు ప్రాధాన్యమివ్వనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం వెల్లడించింది. స్పౌజ్, వితంతువు, వచ్చే ఏడాది మే 31లోగా రిటైర్ అయ్యే వారు, 70 శాతానికి మించి వైకల్యం ఉన్న వారు మానసిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు ఉన్న వారు, క్యాన్సర్, న్యూరో సర్జరీ, కిడ్నీ, లివర్ ట్రాన్స్ ప్లాంట్, ఓపెన్ హార్ట్ సర్జరీ, ఎముకల టీబీ ఉన్న ఉద్యోగులు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు. ప్రస్తుతం అప్రాధాన్యత పోస్టుల్లో ఉన్న ఉద్యోగులను ప్రాధాన్యత స్థానాల్లోకి బదిలీ చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో వెల్లడించింది. కఠినమైన ప్రాంతాల్లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వారికి కూడా బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు. స్పౌజ్ కేటగిరీలో మూడేళ్ల ఏళ్ల నిబంధన వర్తించదు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి బదిలీలు చేయనున్నారు. విద్యాశాఖ, పోలీస్, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు, రవాణ, అటవీ శాఖలు విడిగా ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేస్తాయి. మే 1 నుంచి 7 వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు.

మే 8 నుంచి 15 వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్ల స్వీకరిస్తారు. ఉద్యోగి గరిష్ఠంగా 5 ప్రాంతాలను ఆప్షన్లుగా ఎంచుకోవచ్చు. మే 16 నుంచి 24 వరకు ఉద్యోగుల బదిలీల దరఖాస్తుల పరిశీలించి 25 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీల ఉత్తర్వుల జారీ చేస్తారు. బదిలీ ఉత్త్యులు ఇచ్చిన మూడు రోజుల్లో ఉద్యోగి రిలీవ్ అయినట్లుగా పరిగణిస్తారు. జూన్ 1 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. జనగణన విధుల్లో ఉన్న బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది.ఆన్ లైన్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపడతారు. అవసరమైతే హార్డ్‌షిప్ పోస్టులకు లాటరీ విధానం అమలు చేస్తారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడి బదిలీల ప్రక్రియ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో చేపట్టనున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## మూడు నెలల్లోగా తేల్చాలి

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల నిధులతో ఐఏఎస్ అధికారి తన కుమార్తె వివాహం నిర్వహించారని, అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ÷వ్ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు సంబంధించిన ఖర్చులను కాంట్రాక్టర్లే భరించారని పిటిషనర్ ఆరోపించారు. నాలుగేళ్లుగా కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఫిర్యాదుపై తార్కిక ముగింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉందన్న ఢిల్లీ హైకోర్టు.. ఈ ఫిర్యాదుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

# కేరళ బాణసంచా గిడ్డంగిలో భారీ పేలుడు

త్రిసూర్, ఏప్రిల్21(ప్రజాజ్యోతి): కేరళలోని త్రిసూర్ జిల్లాలోని బాణసంచా గిడ్డంగిలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 13 మృతి చెందగా 30 మందికిపైగా గాయపడ్డారు. ప్రస్తుతం ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని, వారికి అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారని కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (కేఎస్‌డీఎంఏ) తెలిపింది. పూరం వేడుక కోసం నిల్వ ఉంచిన బాణసంచా కేంద్రాల్లో ఈ పేలుడు జరిగిందని అధికారులు తెలిపారు. స్థానికంగా పంటపొలాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్‌లలో బాణసంచా తయారు చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పేలుడు సంభవించిన వెంటనే అప్రమత్తమైన స్థానికులు, అధికారులు గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. బాణసంచా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ అధికారులను ఆదేశించారు. త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఘటనా స్థలానికి 'కనివు 108' యూనిట్లతో సహా తగినన్ని అంబులెన్స్‌లను తరలించాలని అధికారులకు సూచించారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఈ దుర్ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారాన్ని ప్రకటించారు. ఈ విషాదంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద తీవ్రత తనను ఎంతో కలిచివేసిందని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "మరో కొన్ని రోజుల్లో త్రిశూర్ పూరం ఉత్సవాలు జరగనున్న తరుణంలో, ఇక్కడ బాణాసంచా నిల్వ కేంద్రంలో పేలుడు సంభవించడం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కష్టకాలంలో బాధితులకు, వారి కుటుంబాలకు నా ప్రార్థనలు తోడుంటాయి. ప్రభుత్వం తక్షణమే అన్ని సహాయక చర్యలు చేపట్టాలి. గాయపడిన వారందరికీ వీలైనంత త్వరగా మెరుగైన వైద్యం అందించాలి" అని వేణుగోపాల్ పేర్కొన్నారు.

# 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు.. తాజా రాజకీయ పరిణాలపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత




బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు పాల్గొననున్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ అంతర్గత సమన్వయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ సమగ్ర సమీక్ష చేయనున్నారు.

## ఇథనాల్ వాడకంపై దృష్టి సారించాలి

మొదటిపేజీ తరువాయి..

అవసరముందన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఇంధన రంగం 87 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందుకోసం ఏకంగా ఏటా రూ.22 లక్షల కోట్లను ఖర్చుచేస్తోంది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇంధన ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలి. కేవలం ఇథనాల్‌తోనే కాకుండా చెత్త నుంచి హైడ్రోజన్ తయారీ వంటి వినూత్న పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలని గడ్కరీ అన్నారు. పెట్రోల్ ఉత్పత్తుల్లో 20 శాతం ఇథనాల్ వాడకంపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తోసిపుచ్చారు. అంతేకాకుండా ఆటోమొబైల్ కంపెనీలు వాహనాల ధరల మీదనే కాకుండా ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలకు అనుకూలంగా ఉండేలా నాణ్యమైన ఇంజన్ల తయారీపై దృష్టి సారించాలన్నారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ అధికారులు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ ఈవీఎం రాష్ట్ర నోడల్ అధికారి బి. హరిసింగ్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈవీఎం గోదాం తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, బిజెపి, టీడీపీ, ఆమ్ ఆద్మీ, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రవణ్ రెడ్డి, సిరికొండ రమేష్, హైదర్, మజార్, ముజాయిద్ అలీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాత విలవిల.. నేలమట్టమైన పంటలు




**నేరడిగొండ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. అప్పటివరకు ఆకుపచ్చని పంటలతో కళకళలాడిన చేలు, ఒక్కసారిగా వచ్చిన గాలివాన బీభత్సానికి కుప్పకూలిపోయాయి. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న, జొన్న పంటలు నేలవాలాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చేతికొచ్చిన పంట.. నీలపాలై! :** మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న, జొన్న పంటలు కోత దశలో ఉండగా, అకాల వర్షం ముంచెత్తింది. బలమైన గాలులకు మొక్కలు నేలవాలిపోగా, ఆరబోసిన పెసర పంట సైతం వర్షానికి తడిసి ముద్దయింది. కష్టపడి పండించిన పంట కళ్ల ముందే నాశనమవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి..** వర్షం కారణంగా తడిసి రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని మార్కెట్ యార్డుల్లో నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన తమను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, పంట నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలని వేడుకుంటున్నారు.

## హిందూ దేవతలపై వ్యాఖ్యలు
### సినీనటుడు ప్రకాష్ రాజ్ దిష్టిబొమ్మ దహనం



**మంచిర్యాల, 21,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సినీనటుడు ప్రకాష్ రాజ్ కు వ్యతిరేకంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో హిందూ సంఘాలు మంగళవారం నిరసన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ముఖరాం చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కర్ణకంటి రవీందర్ మాట్లాడుతూ, శ్రీరామచంద్రుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రకాష్ రాజ్ ను వెంటనే అరెస్ట్ చేసి సినిమా ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో హిందూ దేవతలపై లేదా హిందువులపై వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల కృష్ణ, జూగేల్ వ్యాస్, ఇరుకుల్లా శ్రీనివాస్, రామగిరి శ్రీనివాస్, తోట తిరుపతి, సుదీర్, ఆకుల సంతోష్, అమిత్ కృష్ణ, మణికంఠ, హరి ప్రసాద్, రాకేష్ రెన్వా, అమిరి శెట్టి రాజు, రెడ్డిమల్ల అశోక్, మల్క ప్రతాప్, తోట కార్తీక్, సాయి, శ్రీపతి సదయ్య, జిల్లా సంజీవ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ భేదాలకు అతీతంగా పలు హిందూ సంఘాల నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికుల సౌకర్యాలపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి





**మంచిర్యాల, 21, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మంగళవారం మంచిర్యాల రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను సవివరంగా పరిశీలించారు. పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ, ప్రతి పని సమయానికి పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు సురక్షితమైన, ఆధునిక సౌకర్యాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎంపీ తెలిపారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, కూర్చునే సదుపాయాలు, సమృద్ధిగా లైటింగ్, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదనంగా, వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయాణికుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు స్పందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని గట్టిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డీసీపీ, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలపై
# ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి

- నమోదు చేసిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలి
- మంచిర్యాల ఎంపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**మంచిర్యాల, 21, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని, నమోదు చేసిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు. మంగళవారం మంచిర్యాల లోని తన ఎంపీ కార్యాలయం లో జిల్లా కలెక్టర్, డీసీపీ, జిల్లా ఉపాధి అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు.

సుమారు 200 మందికి పైగా ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎంపీ శ్రద్ధగా విని, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కలెక్టర్‌తో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా అధికారులు వేగంగా స్పందించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎంపీ, కార్పొరేషన్ ఈడీతో నేరుగా మాట్లాడి పెండింగ్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. నిజమైన అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా ఉపాధి అధికారికి యువతకు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, నమోదు చేసిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడం, సంక్షేమ పథకాలు సరైన వారికి చేరేలా చూడడం తన ముఖ్య లక్ష్యమని ఎంపీ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారా నికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, జిల్లా డీసీసీ అధ్యక్షుడు తదితరులు హాజరయ్యారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా
# సెటిలింగ్ అలవెన్స్ వర్తింప చేయాలి

**సంవత్సరాలు గడుస్తున్న పెరిగిన సెటిలింగ్ అలవెన్స్ కోసం ఎదురుచూపులు**



**మంచిర్యాల, 21 ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** కోల్ ఇండియా లిమిటెడ్ సంస్థలో నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు పదవీ విరమణ సమయంలో చెల్లించే సెటిలింగ్ అలవెన్స్‌ను ?12 వేల నుంచి ?20 వేలకు పెంచిన నిర్ణయం స్వాగతించదగినదని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు తెలిపారు. ఇదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా ఈ ప్రయోజనాన్ని వర్తింపజేయాలని యాజమాన్యాన్ని కోరారు. కోల్ ఇండియా లిమిటెడ్ 2025 ఆగస్టు 20న విడుదల చేసిన ఆఫీస్ మెమో ప్రకారం, 2025 జూలై 31న జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయంలో చెల్లించే సెటిలింగ్-ఇన్ అలవెన్స్‌ను ?12 వేల నుంచి ?20 వేలకు పెంచుతూ వెంటనే అమలు చేసినట్లు వెల్లడించారు. అయితే కంపెనీ క్వార్టర్స్ లేదా లీజ్ ఇండ్లలో నివసిస్తున్న ఉద్యోగులు, ఆ నివాసాన్ని ఖాళీ చేసినట్లు అధికారిక ధృవీకరణ పత్రం సమర్పించిన తర్వాత మాత్రమే ఈ అలవెన్స్ పొందగలరని స్పష్టం చేశారు. బొగ్గు గని కార్మికుల ప్రతి వేజ్ బోర్డ్ ఒప్పందంలో భత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో, 11వ వేజ్ బోర్డ్‌ను 2021 జూలై 1 నుంచి అమలు చేస్తూ 2023 మేలో ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో 11వ వేజ్ బోర్డ్ కాలంలో పదవీ విరమణ పొందిన కార్మికులకు పెరిగిన సెటిలింగ్ అలవెన్స్ బకాయిలను కూడా చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో ఎన్నో సంవత్సరాలు కష్టపడి పనిచేసిన కార్మికులకు సమాన హక్కులు, ప్రయోజనాలు కల్పించడం అత్యవసరమని వారు పేర్కొన్నారు. కోల్ ఇండియా ఉద్యోగులకు లభిస్తున్న సదుపాయాలు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అందిస్తే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకుని సెటిలింగ్ అలవెన్స్ పెంపును రిటైర్డ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు.

# హైవే సర్వీస్ రోడ్ నుంచి ప్రగతి స్టేడియం వరకు రోడ్డుకు ప్యాచ్ వర్క్





**మంచిర్యాల,21, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు, మంచిర్యాల మేయర్ ధరణి మధుకర్ సహకారంతో, జీఎం సహకారంతో 7వ డివిజన్ కార్పొరేటర్ వేల్పుల రవీందర్ పర్యవేక్షణలో సాయిబాబా టెంపుల్ వద్ద హైవే సర్వీస్ రోడ్ నుంచి ప్రగతి స్టేడియంకు వెళ్లే రహదారిపై ప్యాచ్ వర్క్ పనులను మంగళవారం చేపట్టారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు మరమ్మ తులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కార్పొరేటర్ రవీందర్ సూచించారు. ఈ పనుల ద్వారా ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిలక మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు పొట్లచెర్ల రామన్న, చిలుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల జనాభా తగ్గించి చూపిన కుల గణనపై ఆగ్రహం



**మంచిర్యాల, 21, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో పద్మశాలీలను రాజకీయంగా, సామాజికంగా అణిచివేసేందుకు పాలకులు కుట్రలు పన్నుతున్నారని, ఆ కుట్రలను తిప్పికొట్టకపోతే పద్మశాలి సమాజ ఉనికి ప్రమాదంలో పడుతుందని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన తాజా కుల గణన నివేదిక పద్మశాలీలపై వివక్ష పూరితంగా ఉందని, ఈ సర్వే పూర్తిగా తప్పులతో నిండి ఉందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్రంలో పద్మశాలీల జనాభా సుమారు 18 లక్షలు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కుల గణనలో 11 లక్షల 79 వేల 031 మందిగా మాత్రమే చూపించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 11 సంవత్సరాల్లో జనాభా పెరగాల్సిన పరిస్థితిలో దాదాపు 6 లక్షల మంది తగ్గినట్లు చూపించడం అన్యాయం అని, ఇది బీసీలలో పద్మశాలీలను రాజకీయంగా, సామాజికంగా వెనక్కు నెట్టే ప్రయత్నమని పేర్కొన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో పద్మశాలి జనాభా 30 నుండి 35 లక్షల వరకు ఉందన్నారు. ఈ నేపథ్యంలో తగ్గిన జనాభాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, వారు ఇతర రాష్ట్రాలు లేదా విదేశాలకు వెళ్లిపోయారా లేక మరే ఇతర కారణాలు న్నాయా అన్నది వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే పద్మశాలీలకు చెందిన 19 ఉపకులాల గణాంకాలపై ఎలాంటి వివరాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని విమర్శించారు. జనాభాను తక్కువగా చూపించడం ద్వారా పద్మశాలీలకు లభించాల్సిన రాజకీయ ప్రాతినిధ్యం, నిధులు తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా కుల గణనను తిరిగి నిర్వహించా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పద్మశాలి సమాజం ఏకమై సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు, సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు జంజీరల నారాయణ, కార్యదర్శి అడిచర్ల రాజేశం, కోశాధికారి పరిసె శ్రీను, అలాగే జిల్లా నాయకులు బొడ్డున బాపురావు, దేవులపల్లి రామస్వామి, సత్యనారాయణ, సీహెచ్ రామస్వామి, అశోక్ వేముల, ఎం.రామదాస్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం "జై తెలంగాణ", "జై బీసీ", "జై పద్మశాలి", "జై మార్కండేయ" అంటూ నినాదాలు చేశారు.

## అంగన్ వాడి టీచర్లకు 5+ ఫోన్లు అందజేత
**– బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**బజార్హత్నూ ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఐసీడీఎస్ ప్రాజెక్టు కింద అంగన్ వాడి టీచర్లకు అందజేస్తున్న 5+ ఫోన్లను మంగళవారం నియోజకవర్గం లోని బజార్హత్నూర్ బోథ్, సోనాల, ఇచ్చొడ, నెరడిగొండ, సిరికొండ, నేరడిగొండ మండలాలకు చెందిన 289 మంది అంగన్ వాడి టీచర్లకు, సూపర్ వైజర్లకు, బ్లాక్ కోఆర్డినేటర్లకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... సెల్ ఫోన్లు ఇవ్వడం బానే ఉంది కాని, ప్రభుత్వం అంగన్ వాడిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవీ ఇంచార్జి వినూత్న, బ్లాక్ కోఆర్డినేటర్ శివాజీ, మండల సూపర్ వైజర్లు లలిత, మంజుల, విమల, మౌనిక, జంగుబాయి, సుమలత, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ కష్టాలకు మోక్షం రంగంలోకి - కలెక్టర్
**త్వరలోనే సర్వీస్ రోడ్డు బస్ స్టాప్ ఏర్పాటు**



**నేరడిగొండ ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** 'ప్రజా పాలన – ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మంగళవారం కిస్టాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎమ్మార్వో కలీంతో కలిసి గ్రామ ప్రవేశం వద్ద ఉన్న ప్రధాన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా గ్రామ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న సర్వీస్ రోడ్డు దుస్థితిని, విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కూల్ బస్ స్టాప్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. గ్రామస్తుల ఇబ్బందులను తొలగించేందుకు త్వరలోనే శాశ్వత సర్వీస్ రోడ్డుతో పాటు, ఆర్టీసీ బస్ స్టాప్‌ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. తమ గ్రామ సమస్యల పట్ల తక్షణమే స్పందించి హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్‌కి కిస్టాపూర్ గ్రామ సర్పంచ్ సోలంకి జితేందర్ సింగ్ గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.పి.ఓ షకీల్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** మండలంలోని సుర్దపూర్ గ్రామంలో మంగళవారం జరిగిన వివాహ వేడుకలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందడి చేశారు. గ్రామానికి చెందిన గుజర సుందర్ సింగ్ కుమార్తె వివాహం వారి స్వగృహంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనిల్ జాదవ్, నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకతో పెళ్లి ఇంట్లో సందడి నెలకొంది. వధూవరుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.

## జొన్నలను కొనుగోలు చేయాలి
**– జొన్నల కొనుగోలు సెంటర్లు పెంచండి**
**– జిల్లా ఇన్చార్జ్ మంత్రికి విన్నవించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**



**బోథ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** ఎకరాకు 20 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసి వినతి పత్రాన్ని సమర్పించినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తెల్ల జొన్నలు విస్తారంగా సాగు చేసిన నేపథ్యంలో అంచనాలకు మించి దిగుబడి వచ్చినట్లుగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను పెంచాలని కోరినట్లుగా తెలిపారు. దీంతో సమస్యలను సానుకూలంగా స్పందించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి జిల్లా కలెక్టర్‌కి కొనుగోలు సెంటర్ల పెంపుకై ఆదేశాలు జారీ చేస్తూ, ఒక ఎకరానికి 20 క్వింటాళ్లు తీసుకునే విషయం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, ఆర్థిక మంత్రి ముఖ్యమంత్రితో మాట్లాడి పోయిన సంవత్సరాని కంటే ఎక్కువ కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లుగా పేర్కొన్నారు.

## ఈత సరదా విషాదం కాకూడదు – మైనర్ల డ్రైవింగ్‌పై కఠిన హెచ్చరిక

- వేసవి సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి – తల్లిదండ్రులకు ఎస్పీ సూచనలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు, యువకులు చెరువులు, కాలువలు, కుంటల వద్ద ఈతకు వెళ్లే సందర్భాలు పెరుగుతున్నాయని, చిన్న నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి, ఐపిఎస్ హెచ్చరించారు. ఇటీవల నీటిలో మునిగి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈత



రానివారు ఒంటరిగా నీటి వనరుల వద్దకు వెళ్లకూడదని, ఈత నేర్చుకునే వారు తప్పనిసరిగా తల్లిదండ్రుల సమక్షంలోనే ఉండాలని తెలిపారు. పిల్లలు చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చని స్పష్టం చేశారు.

అదే విధంగా మైనర్‌ల డ్రైవింగ్‌పై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అనుభవం లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాపాయం ఏర్పడుతున్నదని తెలిపారు. మైనర్‌కు వాహనం ఇచ్చి ప్రమాదం జరిగితే లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## పూడూరు గ్రామంలో చలివేంద్రంను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 21: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం ఆటో స్టాండ్ ఆవరణంలో



చలివేంద్రంను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బుజ్జన్న సర్పంచ్ మాట్లాడుతూ,చుట్టుపక్కల గ్రామాల నుండి గద్వాలకి వెళ్లడానికి అనేకమైన ప్రయాణికులు వస్తూ ఉంటారు ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రయాణికులు దాహంతో ఉంటారని అలాంటి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాహం తీర్చాలని ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని సర్పంచ్ మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కె.అంజనేయులు,పెద్దలు చక్రధర్ రెడ్డి.వార్డ్ మెంబర్ నరేష్,రాముడు రాజు, రాఘవేంద్ర,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసిన ఎమ్మెల్యే

-దళారులను నమ్మొద్దు ఎమ్మెల్యే విజయుడు సూచన

జోగుళాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం పరిధిలోని జింకలపల్లి,కొండేరు స్టేజ్ వద్ద తిమ్మాపురంలో ఏర్పాటు





చేసిన వడ్లు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతులు దళారులను నమ్మి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించాలని సూచించారు.రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి:సర్పంచ్ దశరథ్

మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్21: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని పోర్లకుంట తండా గ్రామ సర్పంచ్ ఆర్.దశరథ్ కోరారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.మండలంలోని గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు,విద్య, ఆరోగ్య సేవలు మెరుగుపర్చేందుకు ప్రత్యేక నిధులు అవసరమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ నాయక్ పాల్గొన్నారు.



## సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

- విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీతకు టాలెంట్ ఫెస్ట్‌లు అవసరం: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను కలెక్టర్ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించిన ఆయన, ఈ శిక్షణ శిబిరం ఏప్రిల్ 29 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. వంటగదిలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, మెస్ కమిటీ సభ్యుల సంతకాలపై విచారణ జరిపారు. అలాగే సంక్షేమ





ట్రైనింగ్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం వనపర్తి జిల్లా మద్రికుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్, హాకీ సమ్మర్ ట్రైనింగ్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో పరస్పరం మాట్లాడి ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, పాఠశాల సిబ్బంది, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు: విద్యార్థులకు కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపు

గద్వాల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తమ లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి నిండుతుందన్నారు.చదువుతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా,రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు.నృత్య,నాటక ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అభినందించారు.బాల్య వివాహాలు కోరారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య,నాటికలు ఆకట్టుకున్నాయి.అనంతరం కలెక్టర్ ఇతర





ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాల్లో సంక్షేమ వారోత్సవాల రెండో రోజు మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ఈ వారోత్సవాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు.విద్యార్థి దశలోనే కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధిస్తే భవిష్యత్తు సుఖ సంతోషాలతో వంటి సామాజిక సమస్యలను నిర్మూలించేందుకు విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.సంక్షేమ వసతి గృహాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ వారోత్సవాల సందర్భంగా ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అధికారులు,వసతి గృహ వార్డెన్లు వారాంతం పాటు జరిగే సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులతో కలిసి విద్యార్థులతో భోజనం చేశారు.ఈ సందర్భంగా వంటగది,స్టోర్‌రూమ్ తదితరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,ప్రత్యేక అధికారి నూకరాజు,గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,కౌన్సిలర్ వేదవతి, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ నాగరాజు,ఇతర అధికారులు,వార్డెన్లు పాల్గొన్నారు.

## ‘టీచర్ తలిస్తే రాయి వజ్రం’

- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై విప్ సమీక్ష

- డ్రాప్‌ఔట్ తగ్గింపు, ఎన్రోల్మెంట్ పెంపుపై దృష్టి – డిజిటల్ బోధనతో ఫలితాల్లో గణనీయ మెరుగుదల

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతిపై నైపుణ్యాలపై అవగాహన కల్పించాలని, శారీరక శిక్షలకు బదులుగా సరైన మార్గదర్శకంతో వారిని సరిదిద్దాలని అన్నారు. “టీచర్ తలిస్తే రాయిని కూడా వజ్రంగా మార్చగలరు” అంటూ కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాలల సమస్యలను వివరంగా అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వృత్తిపరమైన కోర్సులపై దృష్టి పెట్టాలని, ఈ ఏడాది వోకేషనల్ కోర్సుల్లో





ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 19,775 మంది విద్యార్థులు చదువుతున్నారని, మొత్తం 192 ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్‌ఔట్‌లను తగ్గించి, నమోదు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రావీణ్యంతో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఆధునిక సాంకేతికత ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో చదువుతో పాటు మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించాలని పేర్కొన్నారు. అపజయాల సమయంలో విద్యార్థులకు అండగా నిలిచి సానుకూల దృక్పథాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థుల్లో సోషల్ బిహేవియర్, కుటుంబ విలువలు, ఇతరులతో వ్యవహరించే ఉపాధ్యాయుల పాత్రను కొనియాడారు. డిజిటల్ బోర్డులు, డిజిటల్ పాఠ్యపుస్తకాల వినియోగంతో విద్యార్థుల ఫలితాలు గణనీయంగా మెరుగయ్యాయని, 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 50% నుంచి 94%కు పెరిగినట్లు వెల్లడించారు. “శతశాతం” కార్యక్రమాన్ని 8, 9 తరగతులకు విస్తరించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరాల కోసం ప్రత్యేక ఫారమ్ రూపొందించామని తెలిపారు. అవసరమైన నిధుల సమీకరణ తన బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధ్యమని, దీనికి ఎన్ఎంఎంఎస్ ఫలితాలే నిదర్శనమని అన్నారు. ట్రిపుల్ ఐటీ శిక్షణలో భాగంగా ఉదయం 5 గంటల నుంచే బోధన నిర్వహించిన ఉపాధ్యాయుల నిబద్ధతను ప్రశంసించారు. గవర్నమెంట్ బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థులు 992 మార్కులు సాధించడం లెక్చరర్ల కృషి ఫలితమని తెలిపారు. జిల్లా విద్యాధికారి, ఎ.యం.ఓల సహకారానికి 1000 మందికి పైగా విద్యార్థులు చేరినట్లు తెలిపారు. ఏ టీసీ సెంటర్‌లో 340 మందికి అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ అందుతున్నదని చెప్పారు.

పాలిటెక్నిక్ కళాశాలల్లో మంచి సాంకేతిక విద్యా అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ 8, 9, 10 తరగతుల విద్యార్థులు గణితం, సైన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యా, పారిశ్రామిక పర్యటనల కోసం ఎస్‌డీఎఫ్ నిధులతో బస్సు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఈ విద్యా యజ్ఞానికి అందరూ చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఎ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్, సి.యం.ఓ సుధాకర్ రెడ్డి, జగపతి రావు, ఫరూక్ హుస్సేన్, వెంకట నర్సయ్య, గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ఆరవ రోజు

మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు పాటల పోటీలు

కొల్లాపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి
సోమశిల లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ 6 రోజు చేరుకున్న సందర్భంగా మంగళవారం రోజు మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో వ్యాసరచన చిత్రలేఖన మరియు ఉపన్యాస పోటీలు కూడా ఉన్నాయి
ఈ పోటీలకు విద్యార్థులు చాలా ఆసక్తిగా చురుకుదనంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్ , డాక్టర్ పుట్ట శ్రీనివాస్, డాక్టర్ సురేందర్, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలిటీలలో పాల్గొన్నారు.




## సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి:జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆదర్శ సురభి

గద్వాల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమాల నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో అధికారులతో మాట్లాడారు.వారోత్సవాల నిర్వహణకు ప్రతి సంక్షేమ వసతిగృహం,కస్తూర్బా పాఠశాలలు,గురుకుల విద్యాలయాలకు మండల,జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక



అధికారులుగా నియమించాలని ఆదేశించారు.షెడ్యూల్ ప్రకారం ప్రతి రోజూ నిర్వహించే కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు,గురుకులాలు,కస్తూర్బా విద్యాలయాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈనెల 22న వసతి గృహాలు,గురుకులాలు,కస్తూర్బా విద్యాలయాల్లో అవసరమైన మైనర్ మరమ్మతులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని తెలిపారు.23న పేరెంట్–టీచర్ సమావేశాలు,24న విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి,ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.25న సమ్మర్ క్యాంప్ శిక్షణపై అవగాహన కల్పించాలని,26న ‘బడిబాట’కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు.అదనంగా మాక్ పార్లమెంట్,మాక్ అసెంబ్లీ వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించి వారోత్సవాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు.ప్రతి రోజు జరిగే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేలా సమర్థవంతమైన ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,డీఈవో విజయలక్ష్మి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మరో అవకాశం

కొల్లాపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల గ్రామాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు అడ్వాన్స్ డే సప్లమెంటరీ పరీక్షలను మళ్లీ రాయడానికి అవకాశం కల్పించినందుకు, ఈ చక్కటి



అవకాశాన్ని విద్యార్థులు చదివినియోగం చేసుకోగలరు.తెలంగాణ ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తూ.ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది ఫీజు చెల్లింపు గడువును పెంచుతూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకే షన్ ప్రకటించిన వివరాల ప్రకారం. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించే గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించారు. వాస్తవానికి ఈ గడువు అంతకుముందే ముగియాల్సి ఉన్నప్పటికీ విద్యార్థులు తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు బోర్డు ఈ వెసులుబాటు కల్పించింది
ప్రథమ ద్వితీయ సంవత్స రాల్లో మార్కులు తక్కువ గా వచ్చి, ఇంప్రూవ్ మెంట్ రాసుకోవాలనుకునే కూడా వీటికి దరఖాస్తు చేసుకోవ చ్చు. అంతే కాకుండా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించ లేక పోయిన విద్యార్థులు తమ విద్యా సంవత్సరాన్ని కాపాడుకోవడానికి ఈ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకావచ్చు. జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల విద్యార్థులందరికీ ఈ అవకాశం వర్తిస్తుంది.

## మిషన్ భగీరథ నీరు సురక్షితం:ఏఈ చెన్నయ్య

మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 21: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో జల మహోత్సవం సందర్భంగా మంగళవారం రోజు మిషన్ భగీరథ నీటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ చెన్నయ్య మాట్లాడుతూ,ఆర్వో మరియు బోర్‌బావి నీటి కంటే మిషన్ భగీరథ నీరు 100 రెట్లు సురక్షితమని తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఈ నీటిని తాగవచ్చని






సూచించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం.సాయప్ప,ఉపసర్పంచ్ సి.భీమమ్మ,పంచాయతీ కార్యదర్శి యండి.షాజిల్,వార్డు సభ్యులు గోవిందు,శాంత్ కుమార్,లైన్మెన్లు,వాటర్‌మెన్లు,సిబ్బంది,సి.చంద్రప్ప,సి.కృష్ణ,ఖాజా,లాలప్ప,లాలు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి

– మండల కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా




**హసన్ పర్తి,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల పరిధిలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత నాయకత్వంలో మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట కూలీలు ధర్నా చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి మంద సుచందర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు పూర్తి చేసిన కూలీలకు నెలలుగా బకాయిలు చెల్లించకపోవడం దారుణమని విమర్శించారు. బిల్లులు నిల్వ ఉండటంతో కూలీలు అప్పులపాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే బకాయిలను విడుదల చేసి కూలీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్న రెండుసార్లు ఫోటో విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి నూరు రోజుల పని కల్పించాలని కోరారు. పనుల వద్ద తాగునీరు, నీడతో పాటు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికాసిత్ భారత్ గ్రామ జీవో కూలీలకు వ్యతిరేకమని పేర్కొంటూ, దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూలీల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యకర్తలు రవి, సుధాకర్, చందన, కుర్ర పద్మ, చంటమ్మ, హర్షవర్ధన్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సమయానికి పూర్తి చేయాలి - కలెక్టర్



**శాయంపేట ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి :** నిర్దేశిత లక్ష్యాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సమయానికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.మంగళవారం మండలంలోని మైలారం గ్రామంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల వారోత్సవాల సందర్భంగా ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల హాజరు వివరాలకు సంబంధించిన మస్టర్ రోల్‌ను పరిశీలించి, ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూలీలు పని ప్రదేశానికి ఎప్పుడు వస్తున్నారు, ఎంతసేపు పనిచేస్తున్నారు అనే విషయాలపై కూడా విచారణ చేశారు. కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. తవ్విన మట్టిని రైతులు తమ పొలాల్లో వినియోగించుకుంటున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, తాగునీటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు, కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూనె దివ్య, డీఆర్డీవో శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో ఫణి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి-కలెక్టర్



**శాయంపేట ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి :** పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని మైలారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాలను కలెక్టర్ సందర్శించి, అక్కడి సౌకర్యాలు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ యాప్‌లో నమోదు చేసిన బాలింతలు, గర్భిణీలు, చిన్నారుల వివరాలను కలెక్టర్ పరిశీలించి, హాజరు వివరాలను తెలుసుకున్నారు. చిన్నారులతో ఆంగ్ల పద్యాలను చదివించి వారి అభ్యాస స్థాయిని అంచనా వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. పాఠశాలను సందర్శించి, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. పూర్తయిన టాయిలెట్లకు రంగులు వేయాలని, పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, బ్లీచింగ్ పౌడర్ నిల్వలు, విద్యుత్ దీపాల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూనె దివ్య, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంఈఓ భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమాత రక్షణకు విద్యార్థుల ప్రతిజ్ఞ

**ధరిత్రీ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం**



**హసన్‌పర్తి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారాం కర్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భూమి పరిరక్షణ అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఎన్ని జన్మలు ఎత్తినా నేలతల్లి ఋణం తీర్చలేమని, కనీసం ఒక్కొక్కరు ఒక్క మొక్క నాటి పుడమి ఆయుష్షును పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరపు ధరిత్రీ దినోత్సవ అంశం "మన శక్తి – మన గ్రహం" అని పేర్కొంటూ, పరిశుభ్రమైన విద్యుత్ వినియోగాన్ని పెంచి పునరుత్పాదక శక్తి వైపు ప్రపంచ దేశాలు ఐక్యంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్లాస్టిక్ వినియోగం పెరగడం, అడవుల నరికివేత కారణంగా వాతావరణంలో హానికర వాయువులు అధికమై భూతాపం పెరుగుతోందని తెలిపారు. దీని ప్రభావంతో మానవు లతో పాటు పశుపక్ష్యాదులు కూడా ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని వివరించారు. వాతావరణ అసమతౌల్యం వల్ల అకాల వర్షాలు, తుఫానులు, భూకంపాలు వంటి విపత్తులు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే భూతాపం కారణంగా ఓజోన్ పొర దెబ్బతిని సూర్యుని అతినీలలోహిత కిరణాలు భూమిపై ప్రభావం చూపుతూ జీవరాశులకు ముప్పు తెస్తున్నాయని చెప్పారు. దీని ఫలితంగా ఆరోగ్య సమస్యలు, ఆహార కొరత వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ భూమిని కాపాడేందుకు సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల పర్యావరణ మిత్ర బృందం ఆధ్వర్యంలో గత ముప్పై సంవత్సరాలుగా చెట్ల నాటకం, సంరక్షణ, ర్యాలీలు, కరపత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు మాస్కులు ధరించి ప్లాస్టిక్ నిర్మూలనకు పిలుపునిస్తూ ప్లాస్టిక్ సీసాలతో హారాలు ధరించి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి చెట్లను నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయుడు గూడూరు లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, వెంకట్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, అరుణ, సంధ్య, సుచిత్ర, సరిత, సబిహా, ప్రవళిక, మౌనిక, లావణ్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్-2026లో 'షైన్' ప్రభంజనం

- 95౦ పర్సెంటైల్‌తో మెరిసిన విద్యార్థులు
- కార్పొరేట్ స్థాయిలో ఫలితాలు
- గ్రామీణ విద్యార్థులకూ జాతీయ స్థాయి విజయాలు


M. Prashanthi
95.23


M. Deekshitha
95.22


Rupa Sri Lakshmi
94.51


R. Sourab Varma
94.23

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, (ప్రజా జ్యోతి) :** జేఈఈ మెయిన్స్–2026 ఫలితాల్లో షైన్ విద్యాసంస్థలు మరోసారి ప్రతిభ చాటాయి. 95.23, 95.22 పర్సెంటైల్‌లతో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా నిలిచారని సంస్థ చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, ఆరూరి కవిత, మూగుల రమేష్ సంయుక్తంగా తెలిపారు. మొదటి నుంచే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందిస్తున్నామని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను సైతం సమగ్ర అకాడమిక్ ప్రణాళికలతో జాతీయ స్థాయి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నామని వారు పేర్కొన్నారు.

**టాపర్ల జాబితా :** జాతీయ స్థాయిలో ఎం.ప్రశాంతి (95.23), ఎం.దీక్షిత (95.22), రూపశ్రీ లక్ష్మి (94.51), సౌరబ్ శర్మ (94.23), కె.అభిలాష్ (92.38), వి.మాధురి (92.11), జి.సిద్దు (92.09), కె.నిశాంత్ (91.44) ఉత్తమ పర్సెంటైల్‌లు సాధించారు. అదనంగా 28 మంది విద్యార్థులు 85 పర్సెంటైల్‌కు పైగా మార్కులు సాధించడం విశేషం. వ్యక్తిగత శ్రద్ధే విజయ రహస్యం : అనుభవజ్ఞులైన అధ్యాపకులు, నిరంతర పర్యవేక్షణ, మోటివేషన్ ద్వారా సాధారణ విద్యార్థులను సైతం ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన సంస్థ యాజమాన్యం, ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐఐటి కోఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్, ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో శంకర-రామానుజ జయంతులు

# ఒకే వేదికపై ఘనంగా నిర్వహణ





**హనుమకొండ, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో అరుదైన ఆధ్యాత్మిక సమన్వయానికి నిదర్శనంగా ఆది శంకరాచార్యులు మరియు భగవత్ రామానుజాచార్యులు జయంతి ఉత్సవాలు ఒకే వేదికపై ఘనంగా నిర్వహించారు. హనుమకొండ రాగన్న దర్వాజా ప్రాంతంలోని బ్రాహ్మణ భవనంలో బ్రాహ్మణ, వైష్ణవ సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా (21-04-2026) జరిగిన ఈ కార్యక్రమం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఉత్సవాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో చెరుకుపల్లి నరసింహ చార్యులు, శ్రీమన్నారాయణ చార్యులు, శ్రీధరాచార్యులు, శ్రవణ కుమారాచార్యులు సహా సుమారు 20 మంది వైష్ణవ, స్మార్త ఆగమ పండితులు పాల్గొన్నారు. బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర కన్వీనర్ వల్లూరి పవన్ కుమార్, గౌరవ అధ్యక్షులు గంగు ఉపేందర్ శర్మ నేతృత్వంలో ఉభయ వేదాంత ఆచార్యులకు చోడశోపచార పూజలు, నీరాజనం, మంత్రపుష్పం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200 మంది బ్రాహ్మణ మహిళ లకు, వేద పండితులకు పట్టు వస్త్రాలు, చీరలు, కండువాలు పంపిణీ చేశారు. అనంతరం వందలాది మంది మహిళలు భజనలతో, స్వామివారి చిత్రపటాలతో బ్రాహ్మణ భవనం నుంచి చిన్న కోవెల వరకు శోభాయాత్రగా పాల్గొన్నారు. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో శ్రీ వైష్ణవులు, బ్రాహ్మణులు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. చివరగా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ, ఆది శంకరాచార్యులు అద్వైత సిద్ధాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి "జీవబ్రహ్మైక్యం" అనే తత్వాన్ని బోధించారని తెలిపారు. భారతదేశం అంతటా పర్యటించి సనాతన ధర్మాన్ని పునరుద్ధరించిన మహానుభావుడిగా ఆయనను కొనియాడారు. అలాగే రామానుజాచార్యులు విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేసి సమానత్వ భావనను సమాజంలో నాటారని వివరించారు. రామానుజాచార్యులు సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచి, అన్ని వర్గాల వారికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించేందుకు కృషి చేశారని పండితులు పేర్కొన్నారు. శంకరాచార్యుల అద్వైతం, రామానుజాచార్యుల విశిష్టాద్వైతం భారతీయ తత్వశాస్త్రానికి రెండు ముఖ్య స్తంభాలని అన్నారు.ఈ విధంగా రెండు మహానుభావుల జయంతులను ఒకే వేదికపై నిర్వహించడం సమన్వయ భావానికి ప్రతీకగా నిలిచిందని భక్తులు అభిప్రాయపడ్డారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- పర్వతగిరి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- దళారి వ్యవస్థ నిర్మూలనకే కేంద్రాల ఏర్పాటు
- ఏ గ్రేడ్' 2389, కామన్ గ్రేడ్ ?2368 ధర ప్రకటింపు
- నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచన
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు





**పర్వతగిరి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** రైతులకు గిట్టుబాటు ధర అందించడంతో పాటు దళారి వ్యవస్థను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామాల వారీగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు తెలిపారు. పర్వతగిరి మండలంలోని రావూరు, అన్నారం గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, రైతులు తాలు, మట్టి, గడ్డి లేకుండా శుభ్రపరచిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ప్రకటించిన 'ఏ గ్రేడ్'కు 2389, కామన్ గ్రేడ్‌కు 2368 ధరలను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రావూరు సర్పంచ్ గుగులోతు భద్రమ్మ , అన్నారం సర్పంచ్ గాడి పెల్లి మహేందర్, పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్, జిల్లా అధికారులు డిఆర్డిఓ నాగ పద్మజ, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి, జిల్లా సమైక్య కోశాధికారి మండల సమైక్య అధ్యక్షురాలు స్వప్న, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, డీపీఎం దాసు, ఏపీఎం రాజీర్,ఏపీఎం సుధాకర్,ఏపీవో సుశీల్, డీటీ సప్లై మధుసూదన్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, సీసీలు వివో ప్రతినిధులు, వివో ఏలు, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు సర్టిఫికెట్ల పంపిణీ





**శాయంపేట ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి :** మండలంలోని కొప్పుల గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మామిడి అశోక్ పాల్గొని అంగన్వాడి సెంటర్లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లను, యూనిఫామ్స్‌ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ చిన్నా రుల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో ముఖ్యమని, గర్భిణీల నుంచి పుట్టిన పిల్లల వరకు సరైన పోషణ అందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అలువాల భాస్కర్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశలు, పాల్గొన్నారు.

## సజావుగా కొనుగోళ్లు టోకెన్ విధానాన్ని పాటించాలి

– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని... వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం లింగాల ఘనపూర్ మండలం కుందారం, నెలపోగుల, వనపర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించి కేంద్రాలలో నిర్వాహకుల పని తీరు, మౌలిక వసతులు మొదలైన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ క్రమంలో రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కేంద్రాల నిర్వహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆలస్యం లేకుండా పక్కాగా టోకెన్ విధానాన్ని అనుసరిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలన్నారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం తాగునీరు, నీడ, మౌలిక వసతులు కల్పించడంతో పాటు గన్నీ సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు ఉండాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కొను గోలు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



**పర్వతగిరి, ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి :** పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన తోపుచర్ల రామ చందర్ (41) గడ్డి మందు తాగి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రామ చందర్ 20-04-2026 అర్ధరాత్రి సమయంలో విషం సేవించాడు. వెంటనే 108 ద్వారా ఎంజిఎం ఆసుపత్రికి, అక్కడి నుంచి శ్రీ చక్ర హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించినా, రాత్రి 10:43 గంటలకు మరణించాడు. ఈ ఘటనపై పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ ప్రవీణ్ తెలిపారు.

## ఫ్లెక్సీలు, బ్యానర్లకు గ్రామపంచాయతీ అనుమతి తప్పనిసరి




**పర్వతగిరి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి గ్రామంలో శాంతి భద్రతలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు, సర్పంచ్ చీదురు శంకర్ సంయుక్తంగా ఈ సూచనలు జారీ చేశారు. గ్రామంలో ఎటువంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నా ముందుగా గ్రామపంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతితో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు గరిష్టంగా ఐదు రోజుల పాటు మాత్రమే ఉండి, అనంతరం తొలగించబడతాయని తెలిపారు. అలాగే అనుమతి లేకుండా ఫ్లెక్సీలు కట్టినట్లయితే వాటిని తొలగించడం మాత్రమే కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామ అందాన్ని కాపాడటం, అనవసర రాజకీయ లేదా వ్యక్తిగత ప్రచారాలతో ఏర్పడే వివాదాలను నివారించడమే ఈ నిర్ణయాల ఉద్దేశమని వారు తెలిపారు. అయితే మృతి కార్యక్రమాలు, సంప్రదాయ పండుగలు, ఎన్నికల సందర్భాల్లో అవసరమైన ఫ్లెక్సీలకు కొంత సడలింపు ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఇక బర్త్‌డేలు, వ్యక్తిగత వేడుకలు ఇతర సామాజిక కార్యక్రమాల సమయంలో పటాకులు పేల్చడాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారికి 2000 జరిమానా విధించబడుతుందని వెల్లడించారు. పటాకుల వల్ల కలిగే శబ్ద, గాలి కాలుష్యం, చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి కలిగే ఇబ్బందులు, అలాగే ప్రమాదాల నివారణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. గ్రామంలో శాంతియుత వాతావరణం, ప్రజల ఆరోగ్యం రక్షణ కోసం ఈ చర్యలు కీలకమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ నియమాలను గౌరవిస్తూ సహకరించాలని, ఎవరైనా ఉల్లంఘించినట్లయితే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# మహిళా రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు

**తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు**



**తుంగతుర్తి, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ కి మహిళా బిల్లు పట్ల చిత్తశుద్ధి లేదని సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మహిళలను అత్యున్నత పదవి లో నియమించింది అలాంటి కాంగ్రెస్ పార్టీ మీద అబ్బండాలు వేయడం మానుకోవాలి అని హితావు పలికారు.మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ 2023 లోనే ఏకగ్రీవంగా ఆమోధించిందన్నారు.మహిళా బిల్లు ముసుగులో దేశ వ్యాప్తంగా పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల స్థానాల సంఖ్య ను పెంచడానికి, నియోజకవర్గాల పునర్వ్యభజన చేపట్టడానికి చేసిన ప్రయత్నమే ఆర్టికల్ 131 రాజ్యాంగ సవరణ బిల్లు అని అన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లును కొత్తగా తీసుకురావలసిన అవసరం లేదన్నారు. డీలిమిటేషన్ పేరుతో మళ్ళీ అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కుటిల ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మహిళా బిల్లును అమలు చేయకుండా భారతీయ జనతా పార్టీయే అడ్డుపడుతుందని మహిళా లోకం గమనించి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

# దివంగత న్యాయవాది పాశం మాధవరెడ్డికి మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఘన నివాళి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక కోర్టుల సముదాయంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత న్యాయవాది, విద్యావేత్త పాశం మాధవరెడ్డి సంతాప సభ మంగళవారం నిర్వహించారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.పవన్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ లు పాల్గొని మాధవరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన సంతాప సభలో మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయవాదులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య లు మాట్లాడుతూ 1962 సెప్టెంబర్ 10న జన్మించిన మాధవరెడ్డి బి.ఎస్సీ,ఎం.ఏ,ఎల్.ఎల్.బి పూర్తి చేసి,ఇంగ్లీష్ లెక్చరర్‌గా,సుధా హైస్కూల్ వ్యవస్థాపకులుగా విద్యారంగంలో విశేష సేవలు అందించారని కొనియాడారు.న్యాయవాద వృత్తిలోనూ ఆయన క్రమశిక్షణతోమెలిగేవారని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలోసీనియర్,జూనియర్ మరియు మహిళ న్యాయవాదులు పాల్గొని మాట్లాడారు. మంద సైదులు,మేక కుమార్ రెడ్డి,నేతి సత్యనారాయణ,టి.రాములు,ఇసారం కరుణాకర్,డి.రాజశేఖర్ నాయక్,వై.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు మాధవరెడ్డి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఆయన మరణం న్యాయవాద లోకానికి మరియు విద్యా రంగానికి తీరని లోటని పేర్కొంటూ,వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# సర్పంచ్ రాంసింగ్ నాయక్ చొరవ... పోషణపై చైతన్యం





**దేవరకొండ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ పరిధిలోని కొర్రతండాలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు బాలింతలు, గర్భిణీ మహిళలు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. గర్భధారణ సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా తల్లి, శిశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.అదేవిధంగా బాల్య వివాహాలను అరికట్టడంలో గ్రామస్థులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. మిషన్ వాత్సల్య పథకం గురించి వివరిస్తూ, తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి ఈ పథకంలో చేర్పిస్తే వారికి నెలకు రూ.4,000 ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీయూ సభ్యులు జెల్లా అంజలి, వార్డు సభ్యులు కొర్ర సునీత బద్దు, కొర్ర లక్ష్మీ ప్రశాంత్, కొర్ర కిషన్ నాయక్, అంగన్వాడీ టీచర్లు బుజ్జి, కమలమ్మ, లచ్చి, ఆశ కార్యకర్త ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.పోషణ పక్షం కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# కొండమల్లేపల్లిలో హిందూ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ

**- విజయవంతం చేయాలని పిలుపు**



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** కొండమల్లేపల్లి పట్టణంలో ఈనెల 26న ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు సాగర్ రోడ్‌లోని మార్కెట్ యార్డులో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో ఆవిష్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కొండమల్లేపల్లి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా హిందూ పెద్దలు మాట్లాడుతూ, హిందువుల ఐక్యతను చాటేందుకు నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో ప్రతి కుటుంబం నుండి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పూజనీయ శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కార్యదర్శి నీల లక్ష్మయ్య, గజ్జల చిత్తరంజన్ రెడ్డి, నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షులు బొడిగ సాంబశివ గౌడ్, అధ్యక్షులు ఏరుకొండ రాము, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి గుమ్మడవెల్లి జనార్దన్, వింజమూరి చంద్రమౌళి, ఆంజనేయులు, నూతనగంటి ఈశ్వర్, గంట శ్రీనివాస్, బొడిగ శంకర్ గౌడ్, సముద్రాల సంతోష్, మిర్యాల పవన్, మిర్యాల శ్రీనివాస్, తెరాటిపల్లి విట్టల్, రావుల సత్యనారాయణ, భూతరాజు భరత్, లచ్చిరామ్ నాయక్, నాగార్జున రెడ్డి, ముత్యం, అంజన్ కుమార్, సంపెంగ మురళి, బండారు జయశ్రీ, గుమ్మడపల్లి గీత, గాజుల వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్థులు చురుకుగా సహకరించాలని నిర్వాహకులు కోరారు.

# కూరగాయల సాగుతోనే రైతులకు అధిక ఆదాయం

**- సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు వెయ్యాలి**

**- కూచిపూడిలో ఉచిత విత్తనాల పంపిణీ - ఉద్యాన అధికారిణి పై అనిత**



**కోదాడ రూరల్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** రైతులు సంప్రదాయ పంటల కంటే కూరగాయల సాగుపై దృష్టి సారించినట్లయితే అధిక లాభాలు గడించవచ్చని కోదాడ ప్రాంతీయ ఉద్యాన అధికారిణి అనిత పేర్కొన్నారు.మంగళవారం కోదాడ మండలం కూచిపూడి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాసాని సంధ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా ఉద్యాన అధికారిణి అనిత మాట్లాడుతూ,వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, మునగ, పూల తోటల సాగు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం మార్కెట్‌లో కూరగాయలకు మంచి డిమాండ్ ఉందని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకొని సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని కోరారు.?గ్రామ సర్పంచ్ కాసాని సంధ్య మాట్లాడుతూ,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు, ఉద్యాన వాలంటీర్ శీరంశెట్టి బాబూరావుతో పాటు రైతులు నాగేశ్వర్ రావు, రామకృష్ణ, తెల్లగొర్ల పుల్లయ్య, నాగరాజు, బదావత్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పనిచేస్తేనే పదవి వచ్చింది

- తెలంగాణ ఉద్యమంలో పనిచేశా
- రెండుసార్లు వార్డు నెంబర్, ఒక్కసారి పాల సెంటర్ చైర్మన్‌గా పనిచేశా
- గ్రామ అభివృద్ధికి తోడ్పడాను
- నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు




**ఆలేరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :** ఊర్లో ఏమైనా అయితే నాకేంది అనుకునే ఈ రోజుల్లో గ్రామానికి 22 సంవత్సరాలుగా సేవ చేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న వారు ఎవరో కాదు నూతన గ్రామ సర్పంచ్ వెలుపూల రజిత శ్రీరాములు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం గతంలో మాటూరు గ్రామపంచాయతీ గా ఉండే అందులో ఆమ్లెట్ గ్రామమైన చాకంపల్లి లో రైతు కుటుంబంలో పుట్టిన శ్రీరాములు చిన్ననాటి నుండి వ్యవసాయం చేస్తూ గ్రామంలో ఉండే సమస్యలను తీరుస్తూ ప్రతి ఒక్కరితో స్నేహంబంధాలు పెంచుకుంటూ పార్టీలకు అతీతంగా పనిచేసే వ్యక్తి శ్రీరాములు. 2004 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమం స్టార్ట్ అయిన రెండు సంవత్సరాలకే అప్పటి ఎమ్మెల్యే కుడుదుల నాగేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి ఆనాటి నుండి 2010 వరకు గ్రామ శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి అందరి మనసులో అవురా అనిపించే విధంగా పనిచేశారు. 2006 సంవత్సరంలో ఉమ్మడి గ్రామపంచాయతీ మాటూరు సర్పంచ్ గా జనే సిద్ధులు ఎన్నిక కాగా చాకంపల్లి గ్రామం నుండి వార్డు మెంబర్ గా శ్రీరాములు గెలిచారు. ఎంపీటీసీ మొగలగాని మంజుల మల్లేశం ఆధ్వర్యంలో పనిచేసి గ్రామానికి పాఠశాల కు బాత్రూంల నిర్మాణం చేసి పూర్తి చేశారు. అదేవిధంగా 2013 సంవత్సరం నుండి20 17 వరకు గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘం చైర్మన్ గా పదవి పూర్తి చేశారు. 2018లో మళ్లీ చాకంపల్లి నుండి వాళ్ల తల్లి అయినటువంటి వెలుపూల యాదమ్మ ఏకగ్రీవంగా వార్డ్ మెంబర్ గెలిచారు. 2018 నుండి గ్రామంలో ఉండే రైతులకు అందుబాటులో ఉంటూ వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు అందించేవారు. గ్రామంలో యువతకు ముందుండి ఉపాధి కల్పించేందుకు సహకరించేవారు. విద్యార్థులకు విద్యా విషయంలో అవగాహన కల్పిస్తూ గ్రామం అభివృద్ధి చెందాలంటే విద్య అవసరమని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచనలు ఇచ్చారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకూడదని లైబ్రరీ దగ్గర సాయంత్రం వేళలో యువతకు అవగాహన కల్పించారు. 2018 నుండి టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో గ్రామానికి అభివృద్ధి దిశలో నడిపించడానికి కృషి చేశారు. 2019 సంవత్సరంలో మాటూరు గ్రామపంచాయతీ సర్పంచిగా స్వప్న స్కైలాబ్ రెడ్డి ఎన్నికవ్వడంతో వారి నుండి కొట్లాడి అప్పటి సీఎం కల్వకుంట చంద్రశేఖర రావు ప్రతి గ్రామపంచాయతీకి 25 లక్షలు ఇవ్వడంతో మాటూరు గ్రామపంచాయతీకి 25 లక్షలు మంజూరు కాగా అందులో ఎనిమిది లక్షల రూపాయలు కేవలం చాకంపల్లి గ్రామపంచాయతీకి మంజూరు చేయడంతో వాటితో గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేశారు. గ్రామంలో అభివృద్ధి చూసి గ్రామస్తులంతా ఏకమై రజిత శ్రీరాములు అయితేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని నమ్మి పార్టీలకు అతీతంగా నూతన గ్రామపంచాయతీగా పెద్ద బావి (చాకంపల్లి ) ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. తాత్కాలికంగా పెద్ద బావిలో పూర్వ ప్రాథమిక పాఠశాల ను గ్రామపంచాయతీగా చేసి నడిపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామానికి గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు చేశారు. అంగన్వాడి భవనం కూడా మంజూరు చేశారు. ఇటీవల ఎమ్మెల్యే ని కలిసి కొనుగోలు కేంద్రం కావాలని అడగడంతో వెంటనే మంజూరు చేశారు.

**గ్రామ అభివృద్ధికి సహకరించాలి :** అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ గ్రామానికి ఎంతో కొంత అభివృద్ధి జరిగింది స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కీ విన్నవించుకుంటున్నాం ఏమిటి అనగా గ్రామంలో ఇంకా కొన్ని సిసి రోడ్లు మిగిలిపోయాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న గ్రామాలకు ఎంత అయితే పండు రిలీజ్ చేస్తున్నారా మా గ్రామపంచాయతీ కూడా అంతే పండు రిలీజ్ చేయాలని గ్రామస్తులతో పాటు పాలకవర్గం కూడా కోరుతున్నామన్నారు. బీడీ రోడ్డు మంజూరు చేయాలి : కొత్తగా ఏర్పడ్డ రెండు గ్రామపంచాయతీలు అయినటువంటి అబిద్ నగర్ నుండి చాకంపల్లి కి, బీటీ రోడ్డు వెయ్యాలి. చాకంపల్లి నుండి చందపల్లి వరకు బీటి రోడ్డు వేస్తానని గతంలో చెప్పారు ఇప్పటివరకు ఊసే లేదు. దానిని వెంటనే కంప్లీట్ చేయాలి. పెద్ద బావిలో అండర్ డ్రైనేజ్ సమస్య ఉంది : నూతనంగా ఏర్పడ్డ కొత్త గ్రామపంచాయతీ పెద్దబావి (చాకంపల్లి) గ్రామానికి సిసి రోడ్లు ఉన్నాయి కానీ అండర్ డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉంది దానిని వెంటనే స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని డ్రైనేజీ నిధులు మంజూరు చేయాలి. అందుకు మాకు సహకరించాలి.

# కన్నతల్లిపై కాటుకు సిద్ధపడ్డ కూతురు, మనవళ్లు!

- ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలతో మానవత్వం మంటగలుస్తున్న వైనం
- కోదాడ మండలం పాత గుడిబండలో అర్ధరాత్రి దారుణం
- బాధితురాలు గురవమ్మ పరిస్థితి విషమం







**కోదాడ రూరల్ ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** అమ్మ అంటే ఆత్మీయతకు ప్రతిరూపం కానీ నేటి స్వార్థపూరిత సమాజంలో ఆ బంధానికే మచ్చ తెచ్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారు. కన్నప్రేమను మరిచి, కనిపెంచిన తల్లిని కడతేర్చేందుకు కూతురు, మనవళ్లు తెగబడ్డ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని పాత గుడిబండ గ్రామంలో చోటుచేసుకుంది. ఆస్తి గొడవలు, వ్యక్తిగత కక్షలతో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ దాడి స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే,పాత గుడిబండ గ్రామానికి చెందిన కుక్కడపు గురవమ్మ అనే వృద్ధురాలికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తన సంతానమంతా బాగుండాలని కోరుకునే ఆ తల్లికి, గత కొంతకాలంగా ఆస్తి వివాదాలు, కుటుంబ సమస్యలు కన్నీటిని మిగిల్చుతున్నాయి. ముఖ్యంగా గురవమ్మ చిన్న కూతురు గుడిద లక్ష్మి కుటుంబంలో వివాదాలు ముదిరి పాకాన పడ్డాయి. లక్ష్మి కుమారుల్లో ఒకరికి ఉన్న ఆరోగ్య సమస్యల విషయంలో తరచూ గొడవలు జరుగుతుండగా, పెద్ద దిక్కుగా గురవమ్మ జోక్యం చేసుకుని సర్దిచెప్పేందుకు ప్రయత్నించేది. అయితే, తల్లి మాట వినాల్సిన కూతురు ఆమెపైనే కక్ష పెంచుకుంది. తమ వ్యక్తిగత విషయాల్లో తల్లి తలదూరుస్తోందన్న నెపంతో క్రూరంగా ఆలోచించింది.ఈ క్రమంలోనే సోమవారం అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్న గురవమ్మపై లక్ష్మి తన కుమారులతో కలిసి భౌతిక దాడికి దిగింది. తీవ్ర స్థాయిలో కొట్టడమే కాకుండా, ప్రాణాలు తీసేందుకు యత్నించారు. వృద్ధురాలి హాహాకారాలు విన్న గ్రామస్తులు వెంటనే అక్కడికి చేరుకుని అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. రక్తపు మడుగులో ఉన్న గురవమ్మను స్థానికులు వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి వెంటనే స్పందించారు. మంగళవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆయన, బాధితురాలు గురవమ్మ పరిస్థితిని సమీక్షించి, ఆమె నుంచి వాంగ్మూలం సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

**విలువలు మసకబారుతున్నాయి :** "అమ్మనే చంపాలనుకోవడం దారుణం.. ఇది సమాజం ఎటువైపు వెళ్తుందో చెప్పకనే చెబుతోంది" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్తుల కోసం, పంతాల కోసం రక్త సంబంధాలను కాలరాస్తున్న ఇలాంటి ఘటనలపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

# శభాష్... బిఎల్ఆర్..!

**- దప్పిక తీర్చేందుకు చలివేంద్రాలు... కడుపు నింపేందుకు పెరుగన్నాల ఏర్పాటు అభినందనీయం**

**- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**







**మిర్యాలగూడ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చల్లటి మంచినీళ్లు ఇచ్చే చలివేంద్రాలను... వేసవి తాపం తీర్చి.. కడుపు నిండేందుకు నిత్యం పెరుగన్నం పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద గత తొమ్మిది రోజులుగా బిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోజు 3000 మందికి ఉచితంగా పంపిణీ చేస్తున్న పెరుగన్నం కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు వడ్డించడమే కాకుండా, ఆరగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రజలు అదృష్టవంతులన్నారు. ప్రజాసేవ నుండి వచ్చిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ తన సేవా కార్యక్రమాలను యధావిధిగా నిర్వహించటం హర్షనీయమన్నారు. ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలకు మంచి చేసేలా, రోజు రోజుకు పెరుగుతున్న ఎండలకు ఉపశమనం కల్పించేలా ఆకలి దప్పులను తీర్చేందుకు కృషి చేయటం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు గుడిపాటి నవీన్,పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్లు జావిద్, బంటు శ్రీనివాస్, గిరి,ఆడోత్ అశోక్, బూడిద సైదులు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్, బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఎస్బీఐ-ఏసీబీ దేవరకొండలో భారీ మోసం భగ్నం






- ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో ఛేదన
- దేవరకొండ పోలీసుల దెబ్బకు కుంభకోణం కూల్చివేత
- 2.42 కోట్లు స్వాధీనం నలుగురు అరెస్ట్

**దేవరకొండ, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** దేవరకొండ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ వాణిజ్య శాఖలో జరిగిన భారీ ఆర్థిక మోసాన్ని నల్లగొండ జిల్లా దేవరకొండ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడితో పాటు మొత్తం నలుగురిని అరెస్టు చేసి, రూ.2,42,10,000 నగదు, ఆరు స్మార్ట్ మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టగా, ఇన్స్పెక్టర్ పి. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ నెల 13న బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్ర నీలకంఠ వెంకట రాఘవపూడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. బ్యాంక్‌లో కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న లెండల చక్రపాణి, బ్యాంక్ లోపలి వ్యవస్థలపై అవగాహనను దుర్వినియోగం చేస్తూ ఈ మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. అతను సూర్యాపేటలో పనిచేస్తున్న బ్యాంక్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులుతో కలిసి కుట్ర పన్నాడు. వీరు గతంలో ఎటువంటి లావాదేవీలు జరగని ఇనాక్టివ్ ఖాతాలను లక్ష్యంగా ఎంచుకుని, ఆ ఖాతాదారుల వివరాలతో నకిలీ ఆధార్, పాన్ కార్డులు సృష్టించారు. బ్యాంక్ ఉద్యోగుల లాగిన్ వివరాలను వినియోగించి ఖాతాల కేవైసీ సమాచారాన్ని మార్చి కొత్త మొబైల్ నంబర్లు నమోదు చేశారు. అనంతరం యాప్ ద్వారా యూజర్ వివరాలు సృష్టించి, ఆ ఖాతాల నుంచి భారీ మొత్తంలో నగదును ఇతర ఖాతాలకు మళ్లించారు.ఇందులో కేతవత్ రాంలాల్, మారేపల్లి శివలు ఇతర వ్యక్తులను నమ్మబలికి వారి బ్యాంక్ ఖాతాలను ఉపయోగించుకుని డబ్బులను నగదుగా మార్చుకున్నారు.ఈ మొత్తం డబ్బును ముందుగానే నిర్ణయించిన శాతాల ప్రకారం పంచుకునేలా ప్రణాళిక రూపొందించారు.ఈ మోసం హైదరాబాద్ కోటి బ్రాంచ్‌కు చెందిన ఖాతాదారు పల్లటి నరేందర్ ఖాతాలో అక్రమంగా కేవైసీ మార్పులు జరగడంతో బయటపడింది. అతనికి వచ్చిన సమాచారంతో వెంటనే బ్యాంక్‌ను సంప్రదించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.పోలీసులు నిందితుల వద్ద నుంచి రూ.1,10,60,000 నగదు స్వాధీనం చేసుకోగా, మరో రూ.1,31,50,000ను వివిధ ఖాతాల నుంచి రికవరీ చేశారు. మొత్తం రూ.2,42,10,000ను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు. బ్యాంక్ ఖాతాదారులు తమ ఖాతాలకు సంబంధించిన సమాచారాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని సూచించారు.

# చౌట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు బీరువాల వితరణ



**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 21 :** మండలం లోని చౌట్ పల్లి ఉన్నత పాఠశాలకు గ్రామస్తులు, దాతల నుండి అరుదైన వితరణ లభించింది. క్రీ.శే. రాజుల దేవాయి మరియు క్రీ.శే. రాజుల బుచ్చయ్య గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పాఠశాలకు ఐదు బీరువాలను బహూకరించారు. సుమారు 30 వేల రూపాయల విలువ గల ఈ బీరువాలను దాతల తరపున రాజుల కృష్ణ మురళి గారు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్. ఆంధ్రయ్య గారికి అందజేశారు. తల్లిదండ్రుల స్మృత్యర్థం వారి కుమారులు సాయన్న, హరిదాస్, అర్జున్ మరియు మనుమలు, మనుమరాండ్లు ఈ సామాజిక సేవా కార్యక్రమానికి పూనుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ శ్రీ మహబూబ్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆంధ్రయ్య గారు మాట్లాడుతూ, విద్యార్థుల రికార్డులు, ఇతర సామగ్రి భద్రపరుచుకోవడానికి ఈ బీరువాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొంటూ రాజుల కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

### గ్రామీణస్థాయిలో

# అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే డా ఆర్‌భూపతి రెడ్డి
- మాత శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట
- పిల్లలను తమ పిల్లలుగా భావించాలి
- గ్రామీణస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచన
- అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ
- ఇప్పటికే 26 నూతన అంగన్వాడీ భవనాలు మంజూరు చేశాం





**నిజామాబాదు రూలర్ సిరికొండ( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21** నిత్యం పిల్లలతో మమేకమై ఉండే అంగన్వాడీల పాత్ర గ్రామీణస్థాయిలో అత్యంత కీలకమని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. భీంగల్ ప్రాజెక్టు సీడీపీవో స్వర్ణలత,ఏసీడీపీవో జ్ఞానేశ్వరి నేతృత్వంలో సిరికొండ మండలంలోని అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం చే అందజేస్తున్న స్మార్ట్ ఫోన్లను మంగళవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 72మంది అంగన్వాడీ టీచర్లు, ఇద్దరు సూపర్వైజర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లు గ్రామీణస్థాయిల్లో పిల్లలను తమ పిల్లలుగా భావించి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత శిశు సంక్షేమం కోసం పెద్దపీట వేస్తూ.. అనేక కార్యక్రమాలు చేపడుతుందని వాటిని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్ల పై ఉంటుందన్నారు. పిల్లలకు, గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందజేయడంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో మొత్తం అంగన్వాడీ భవనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో అవసరమైన చోట మరిన్ని మంజూరు చేయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ రాంబాబు, సూపర్ వైజర్లు సవిత,రాజేశ్వర్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను


# పరామర్శించిన మానాల మోహన్ రెడ్డి



**ప్రజా జ్యోతి,ఏర్గట్ల, ఏప్రిల్ 21:** ఏర్గట్ల మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఆత్మీయ బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన బద్దం లింగారెడ్డి తండ్రి బద్దం గంగారెడ్డి కుటుంబాన్ని పరామర్శించివారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, దొబ్బల శంకర్ మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి వారి కుమారులు రాజేందర్, రమేష్, రవి, సహా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెండ్ల రమేష్,నాగేంద్ర నగర్ సర్పంచ్ రంజిత్, ఎండీ మునీర్,సంజీవ్,దొబ్బల మహేష్, లూనా సాయన్న, జంగల గణేష్, కోరిపెల్లి లింగారెడ్డి,శాంసన్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

### నల్లూరు లక్ష్మీనరసింహ స్వామి

# ఉత్సవాల్లో పాల్గొన్న మానాల మోహన్ రెడ్డి



**కమ్మర్‌పల్లి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 21 :** మండలం లోని నల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంగళవారం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ శ్రీ మానాల మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుకెట రవి, ఉప్లూర్ గ్రామ సర్పంచ్ శైలేందర్, నల్లూరు ఉపసర్పంచ్ ప్రసాద్, నాయకులు బుచ్చి మల్లయ్య, రాజేంద్ర నగర్ ప్రవీణ్, కొత్తూరు ధ్యాగ నర్సారెడ్డి మరియు తీపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# సీజ్ చేసిన ఇసుక బహిరంగవేలం

### – ఏర్గట్ల మండల తహసిల్దార్ మల్లయ్య

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** ఈ నెల తేది 15-04-2026 రోజున దోచంద గ్రామశివారులో అక్రమంగా నిలువచేసిన 200 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును గుర్తించి సీజు చేసి ప్రభుత్వము వారి ఆదీనములోనికి తీసుకోవడము జరిగినది. ఇట్టి సీజు చేసిన 200 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారము దోమచంద గ్రామ శివారులో గోదావరి వద్ద తేది. 23-04-2026 (గురు వారము) ఉదయము 11-00 గంటలకు బహిరంగ వేలము వేయబడుతుందనీ కావున ఆసక్తి ఉన్న వారు ఇట్టి వేలములో పాల్గొన వలసినదిగా ఏర్గట్ల మండల తహసిల్దార్ జె.మల్లయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ వేలములో పాల్గొనదలచిన వారు రూ. 20000 (ఇరవై వేలు) డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవలసి ఉంటుందనీ ఆయన అన్నారు.

### దొంగతనాలకు పాల్పడుతున్న

# పాత నేరస్తుని పోలీసులు పట్టుకున్నారు



**ప్రజాజ్యోతి బోధన్ ఏప్రిల్ 21..** బోధన పట్టణ పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఒక పాత నేరస్తుడిని ఈ రోజు పట్టుకోవడం జరిగింది . నిందితుడి వద్ద నుండి దొంగిలించిన రెండు మోటార్ సైకిళ్లు, ఒక ల్యాప్‌టాప్ మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చెస్కున్నాము.నిందితుని వివరాలు పేరు: మహమ్మద్ రాహిల్ తండ్రి: రియాజ్. వయసు: 31 సం వృత్తి: కూలీ పని.నివాసం: పోతంగల్ కలాన్ గ్రామం (గాంధారి మండలం). ప్రస్తుత నివాసం: బాన్సువాడ, కామారెడ్డి

**జిల్లా.కేసు వివరాలు:**

ఈరోజు 20.04. 2026) మధ్యాహ్నం ఆచన్ పల్లి ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న రాహిల్‌ను పట్టుకొని విచారించగ నిందితుడు తన విలాసాలకు, వ్యసనాలకు డబ్బు సరిపోక దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించాడు.

**నిందితుడు చేసిన కేసులు:**

1) బుల్లెట్ మోటార్ సైకిల్ దొంగతనం తేదీ 18.04.2026 రాత్రి బోధన్ అంబం గేట్ వద్ద ఉన్న ఒక షాపు ముందు సి.సి.టి.వి కెమెరాను కర్రతో పగులగొట్టి, డూప్లికేట్ తాళంతో నలుపు రంగు బుల్లెట్ (టూ 16 జుజు 5920)ను దొంగిలించాడు. 2) స్ప్లెండర్ ప్లస్ దొంగతనం అంతకుముందు 16.04.2026న బస్ స్టాండ్ వెనుక గల కాలనీలో +ఖఅస్త్రుతీఖఎ హాస్పిటల్ ముందు పార్క్ చేసిన స్ప్లెండర్ ప్లస్ (టూ 16 జు+ 5611) బైక్‌ను దొంగిలించి, దానిని అంబం గేట్ సమీపంలోని చెట్ల పొదల్లో దాచిపెట్టాడు. 3) ల్యాప్‌టాప్ దొంగతనం 11.04.2026న ఆచన్ పల్లి ఏరియాలో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లోకి చొరబడి సిల్వర్ కలర్ న్యూ ల్యాప్‌టాప్‌ను దొంగిలించాడు.4) మొబైల్ స్నాచింగ్ నవంబర్ నెలలో 2025లో బోధన్ రూరల్ ూా పరిది లోని లంగడాపూర్ నుండి బర్డి పూర్ రోడ్డుపై వెళ్తున్న ఒక వ్యక్తి నుండి ఫోన్ లాక్కొని పారిపోయాడు **(ఎఅజశీ కంపెనీ మొబైల్).**

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

నలుపు రంగు రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ (టూ 16 జుజు 5920) హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ (టూ 16 జు+ 5611) న్యూ ల్యాప్‌టాప్ (సిల్వర్ కలర్)

ఎ×యూ మొబైల్ ఫోన్

**పోలీసుల హెచ్చరిక:**

నిందితుడు రాహిల్ గతంలో కూడా పలు దొంగతనాల కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడని పోలీసులు తెలిపారు. ప్రజలు తమ వాహనాలకు సరైన లాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, ఇళ్ల వద్ద మరియు షాపుల వద్ద సి.సి.టి.వి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలీ . నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని జూ గారు అభినందించారు.

# ప్రజావాణిలో పిర్యాదుపై సబ్ కలెక్టర్ విచారణ





**ప్రజజ్యోతి, ఏర్గట్ల:** ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామానికి చెందిన కొంత మంది రైతులు గ్రామంలోని డ్రైనేజి నీళ్ళు తమ పంట పొలాలకు వచ్చి పంట నష్టశీ జరుగుతుంది అని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినందున ఈ విషయము విచారణ నిమిత్తము ఈ రోజు సబ్ కలెక్టర్, ఆర్మూర్ అభిగ్యాన్ మాలవ్యా తొర్తి గ్రామమును సందర్శించినారు. రైతుల పంట పొలాలను, డ్రైనేజి పరిశీలించి, రైతులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, అధికారులు చెప్పిన విషయములు తెలిసుకొని గ్రామ రైతులు, అధికారులు , సర్పంచ్ కూర్చొని మాట్లాడుకొని ఈ సమస్యను సామరస్యముగా పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమములో తహసీల్దార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ అధికారులు, ఎంపీ ఓ,, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పెంటర్ వర్క్‌షాపులు తనిఖీ చేసిన అధికారులు



**ప్రజా జ్యోతి,ఏర్గట్ల:** మండలంలోని కార్పెంటర్ వర్క్ షాపులను అటవీ శాఖ అధికారులు తనిఖీ చేశారు. అటవీ ప్రాంతం నుండి అక్రమ టేకు, కలప తెచ్చి ఏమైనా నిలువ ఉంచారా అనే విషయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు . ఎవరైనా గాని అక్రమ కలప నిలువ ఉంచిన గాని అనుమతి లేని కలప తరలించిన గాని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి, ఆర్ ఓ ,శ్రీనివాస్, అటవీ సిబ్బంది బీట్ ఆఫీసర్ వరుణ్ పాల్గొన్నారు

# ఐవిఎఫ్ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయం

### – రక్తదాతలకు హెల్మెట్‌లను అందజేసిన జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 21. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి హెల్మెట్ల ను,ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాత లేని, మహనీయుల జయంతుల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.హెల్మెట్ ను ధరించి వాహనాలను నడపాలని, నిబంధనలను పాటించాలని సూచించారు.కార్యక్రమాన్ని నిర్వహించిన ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,ప్రధాన కార్యదర్శి ఎర్రం విజయ్ కుమార్,యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్, కొమిరిశెట్టి గంగ రాజం,అర్వపల్లి రమేష్,కూర దిగంబర్, తాటిపాముల సుధాకర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# చిన్న మల్లారెడ్డి పాఠశాలలో చెస్ బోర్డుల పంపిణీ

### – విద్యార్థుల మేధస్సు వికాసానికి నూతన దిశ



**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల మేధస్సు, ఆలోచనా సామర్థ్యాల పెంపుదలకు దోహదపడే చెస్ క్రీడను ప్రోత్సహించాలనే లక్ష్యంతో చెస్ నెట్వర్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కాకతీయ సాండ్ బాక్స్ సంస్థ మరియు చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ కోదాటి సహకారంతో మంగళవారం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని పీఎం బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చెస్ బోర్డులను ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా చెస్ నెట్వర్క్ అసోసియేషన్ బాధ్యుడు డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా మాట్లాడుతూ, చెస్ ఆట కేవలం వినోదానికి మాత్రమే కాకుండా విద్యార్థులలో లోతైన ఆలోచన, సమస్య పరిష్కరణ నైపుణ్యం, కేంద్రీకరణ, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, టీవీలకు కట్టుబడి ఉండటం వల్ల మేధస్సు వికాసంపై ప్రతికూల ప్రభావం పడుతోందని, అలాంటి పరిస్థితుల్లో చెస్ వంటి మేధో క్రీడలు వారికి మంచి ప్రత్యామ్నాయమని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజూ కొంత సమయం చెస్ ఆటకు కేటాయించడం ద్వారా తమలోని ఆలోచనా శక్తిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఈ చెస్ నెట్వర్క్ కార్యక్రమానికి హనుమంత్ అరుణ్ రావును వాలంటీర్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించి, గ్రామ స్థాయిలో చెస్ క్రీడను విస్తృతంగా ప్రోత్సహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, చెస్ బోర్డుల పంపిణీ విద్యార్థుల అభ్యాసానికి కొత్త దిశను చూపుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలోనే కాకుండా మేధో క్రీడలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో చిన్న మల్లారెడ్డి పాఠశాలను జిల్లాలోనే అత్యుత్తమ పాఠశాలగా తీర్చిదిద్దామని గర్వంగా తెలిపారు.గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు మాట్లాడుతూ, గ్రామంలో విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరిన్ని విద్యా మరియు క్రీడా కార్యక్రమాలు చేపట్టేందుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మండల సీఆర్పీ, ఆదర్శ పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్యాడి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### – రాష్ట్ర సివిల్ సప్లస్ ప్రధాన కార్యదర్శి






**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 21. (ప్రజాజ్యోతి)** మంగళవారం తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శి ఒ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ (పిఎసిఎస్) మరియు గోకుల్ తాండా పీపీసీ (ఐకెపి)లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, ప్యాడీ కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించారు. ప్యాడీ కొనుగోలులో భాగంగా పని చేస్తున్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే రైతులకు చెల్లింపులు త్వరగా జరగేందుకు ఓపిఎంఎస్ టాబ్లెట్లలో నమోదులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 35,300 మెట్రిక్ టన్నుల ప్యాడీ కొనుగోలు జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డిసిఎస్ఓ), డీఎం (సివిల్ సప్లైస్), డిఆర్డిఓ,డిసిఓ, డిఎల్ఎంఓ, ఏడి (మార్కెటింగ్) మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### తొగుట మండలంలో నేడు
# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి
– ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** తొగుట మండలం లోని అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుదవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి తెలిపారు. బుధవారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ, కాన్గల్ కోపరేటివ్ సొసైటీల ఆధ్వర్యంలో కొనసాగే వడ్ల కొనుగోలు కేంద్రాలను దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి లతో కలిసి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారని, ఉదయం తొమ్మిది గంటలకు లింగాపూర్ గ్రామం నుండి మొదలై సాయంత్రం మూడున్నర గంటలకు లింగపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, ఆత్మ కమిటీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎలక్ట్రానిక్ ప్రింట్ ఓ మీడియా మిత్రులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రైతు రుణమాఫీ ఫ్లెక్సీలకు ఎలుకల పాలు

– అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు







**దౌల్తాబాద్, ఏప్రిల్ 21:( ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలతో గ్రామాల్లో ఏర్పాటు చేయాల్సిన ఫ్లెక్సీలు అధికారుల నిర్లక్ష్యంతో వృథా అవుతున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి ముద్రించిన ఈ ఫ్లెక్సీలు గ్రామాల్లో ఏర్పాటు చేయాల్సి ఉండగా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలోనే పేరుకుపోయి ఎలుకల పాలు కావడం ఆగ్రహానికి గురిచేస్తోంది. మండల వ్యవసాయాధికారి సాయికిరణ్ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం రైతులకు పారదర్శకంగా సమాచారం అందించేందుకు తీసుకున్న చర్యలు అమలు దశలో విఫలమవుతున్నాయని వారు అంటున్నారు. గ్రామాల్లో ప్రదర్శించాల్సిన ఫ్లెక్సీలు రైతులకు ఉపయోగపడకుండా నిల్వల్లోనే పాడైపోవడం ప్రభుత్వ ధనాన్ని వృథా చేసినట్లేనని విమర్శిస్తున్నారు. రైతు రుణమాఫీ లబ్ధిదారుల వివరాలు అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఫ్లెక్సీలను గ్రామాల్లో ఏర్పాటు చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కిష్టయ్య అకాల మరణం బాధాకరం

– బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** తొగుట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన అక్కారం కిష్టయ్య అకాల మరణం బాధాకరమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వడదెబ్బ మూలంగా అనారోగ్యానికి గురై ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించారు. ఈ సందర్బంగా సర్పంచ్ చంద లావణ్య స్వామి తో కలిసి ఆయన భౌతిక కాయనికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి తమ వంతుగా అయిదు వేల ఆర్థిక సహాయం అందించామన్నారు. అనంతరం ఇటీవల మరణించిన బెజగామ మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు జనగామ సుభాష్ గౌడ్, ఉప సర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్, నాయకులు బండారు స్వామి గౌడ్, నర్సెట్టి మల్లేశం, భూమయ్య, మహేష్, పడాల స్వామి, శేఖర్, ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అక్కారం కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటాం

– తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి



**తొగుట, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో మరణించిన అక్కారం కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటామని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి హామీ ఇచ్చారు. తొగుట మండలంలోని చందాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అక్కారం కిష్టయ్య (75) కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, సీనియర్ నాయకులు పంది రాజు తో కలిసి పరామర్శించి కిష్టయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి అయిదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని, కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా సత్తయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆత్మకూరి రాజు, సీనియర్ నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి, బండారు రమేష్ గౌడ్ ,షాహిన్ పాషా, బెజుగామ కిష్టయ్య, ఎనుముల స్వామి, నర్సెట్టి మల్లేశం, వడ్డే కిష్టయ్య, జంగపల్లీ ఆంజనేయులు, పోతరాజు రవి, కల్లెపు భాను చందర్, వడ్డే నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

### తొగుట పాఠశాలకు
# ఆర్ఓ ప్లాంట్ అందించిన ఎన్ఆర్ఐ




**తొగుట, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** తొగుట మండల కేంద్రంలో గల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ఎన్ఆర్ఐ గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి రెండు లక్షల విలువగల ఆర్ఓ ప్లాంట్ ను విరాళంగా అందించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందజేయాలనే ఉద్దేశంతోనే ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నానని రఘు వర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం10వ తరగతి ఫలితాలలో పాఠశాల విద్యార్థులు ఎవరైతే మొదటి స్థానం సంపాదిస్తారో ఆ విద్యార్థుల పై చదువులకు అయ్యే ఖర్చును మొత్తం పూర్తిగా తానే భరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.ఉపేందర్, మండల విద్యాధికారి వి.నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

– కొమురవెల్లిలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా



**కొమురవెల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):-** మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కార్మికుల కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొమురవెల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీసం రూ.600 కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా కార్మికులకు కూలీ డబ్బులు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానాలు కార్మికులకు భారంగా మారాయని ఆరోపించారు. రోజుకు రెండు సార్లు ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలో పనులు కొనసాగించాలని కోరారు. గతంలో ఇచ్చినట్లుగా స్లిప్పులు ఇవ్వడం, పని ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడం, దూర ప్రాంతాలకు వెళ్లే కార్మికులకు గ్రామపంచాయతీ వాహన సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. గడ్డపార పనులు చేసే కార్మికులకు అదనపు భత్యాలు మళ్లీ అమలు చేయాలని పేర్కొన్నారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు కనుగుల రాజు, తేలు ఇస్తారి, పాకనాటి బాలు, తాడూరి లింగయ్య, గుజ్జు రాజల్లయ్య, తాడూరి బాలయ్య, ఆకనాటి లింగం, తాలూరి లత, గుజ్జు స్వరూప, తాడూరి సిదవ్వ, పాకనాటి స్వరూప, తాడూరి కిష్టవ్వ, తాడూరి సుగుణ, తాడూరి బల్లవ్వ, తాడూరి వజ్రమ్మ, తాడూరి కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

### చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు
# కల్పించే చారిత్రాత్మక బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్

– కాంగ్రెస్ ద్వంద వైఖరి బట్ట బయలైంది – రాష్ట్ర అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 21:** మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ మహిళా సాధికారతకు అడ్డుతగులుతున్న కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జి చికోటి ప్రవీణ్ కుమార్,మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. మొన్న పార్లమెంటులో చోటుచేసుకున్న పరిణామాలు కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెట్టాయన్నారు. దేశాభివృద్ధిలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక బిల్లును అడ్డుకోవాలని చూడటం ద్వారా కాంగ్రెస్ తన మహిళా వ్యతిరేక ధోరణిని మరోసారి చాటుకుందన్నారు . బయట మహిళా సాధికారత గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు, పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందకుండా అడ్డంకులు సృష్టించడం వారి నైతిక విలువల పతనానికి నిదర్శనమ న్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లుకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసమే సభను తప్పుదోవ పట్టించడం శోచనీయమని అసహనం వ్యక్తం చేశారు. మహిళలు చట్టసభల్లోకి వస్తే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిసినా, తమ ఉనికిని కాపాడుకోవడానికే కాంగ్రెస్ ఈ అడ్డంకులు సృష్టిస్తోందని తెలిపారు."కాంగ్రెస్ పార్టీకి మహిళా అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు పలకాలి. కానీ నిన్నటి వారి ప్రవర్తన దేశ మహిళా లోకాన్ని అవమానించేలా ఉందని పేర్కొన్నారు. మహిళా బిల్లు పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ నాయకత్వం దేశ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి, మహిళా రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఈర్ల రంజిత్ రెడ్డి,సి హెచ్ శ్రీనివాస్ ,రామంపేట కౌన్సిలర్ శంకర్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఓ బి సి మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, వెలుముల సిద్ధిరాములు,మెదక్ జిల్లా మహిళా నాయకులు,మల్లిక మెదక్ కౌన్సిలర్ రాజమణి లక్ష్మణ్ సర్పంచ్ బెండవీన, శైలజ, స్వప్న మహిళా మోర్చా నాయకులు సంగీత, వెలుముల మహేశ్వరి. మౌనిక, లావణ్య, పబ్బ సత్యనారాయణ,కిసాన్ మోర్చా నాయకులు రమేష్ వెల్దుర్తి శ్రీనివాస్ సర్పంచ్ ఆదర్శ్ బిజెపి సీనియర్ నాయకులు లోకేష్ అల్లం మధు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండ్లు కరువయ్యే.. గడ్డి పరకలు పలహారమయ్యే!

– ఆకలి తీర్చుకునేందుకు కోతుల తంటాలు



**నర్సాపూర్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)** ఎండలు మండుతున్నాయి.. మూగజీవాల కడుపును మండిస్తున్నాయి. అడవిలో ఆహారం కరువవ్వడంతో వానరాలు ఆకలి తీర్చుకునేందుకు ఊళ్లబాట పడుతున్నాయి. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ మార్గంలో కనిపించిన దృశ్యం అక్కడి వారిని విస్మయానికి గురిచేసింది. జాతీయ రహదారిపై నిలిపి ఉన్న ఎండుగడ్డి ట్రాక్టర్‌ను చుట్టుముట్టిన వానరాలు.. ఆకలి తాళలేక గడ్డిని పీకుతూ, అందులోని ధాన్యపు గింజల కోసం వెతకడం కంటతడి పెట్టించింది. అడవిలో దొరకాల్సిన ఆహారం మృగ్యమవ్వడం వల్లే ఇలా గడ్డిపోచలను ఆశ్రయించాయి. వన్యప్రాణుల ఆకలి తీర్చేలా అటవీ శాఖ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆర్యవైశ్యుల అభ్యున్నతికే నా బాట!

– జిల్లా యూత్ ప్రెసిడెంట్ విట్టల్ గుప్తా



**నర్సాపూర్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)** మెదక్ జిల్లా ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఆర్యవైశ్య సంఘం జిల్లా యూత్ ప్రెసిడెంట్ దుద్యాల విట్టల్ గుప్తా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులందరూ ధనవంతులనే అపోహను వీడాలని, తమలోనూ నిరుపేదలు ఎందరో ఉన్నారని అన్నారు. పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే 'ఆర్యవైశ్య కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సంఘం బలోపేతానికి, పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని విట్టల్ గుప్తా పేర్కొన్నారు.

# జనగణన ప్రక్రియకు ఎన్యుమరేటర్ల పాత్ర కీలకం

– జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21** : జనగణన ప్రక్రియకు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకమని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. టేక్మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సెన్సెస్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఫీల్డ్ సిబ్బందికి జనగణన ప్రక్రియ నియమాలు బాధ్యతలపై అవగాహన కల్పించడం డేటా సేకరణను సక్రమంగా నిర్వహించడం దీని లక్ష్యంగా పేర్కొన్నారు. జనగణనలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకమని 34 పాయింట్లను జాగ్రత్తగా అధ్యయనం చేయాలని కలెక్టర్ సూచించారు. సందేహాలుంటే అడగాలని ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు సేంద్రియ
# వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

– జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్







**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21:** రైతులు సాంప్రదాయ పంటల నుండి లాభసాటి కూరగాయల సాగు వైపు మల్లడం ద్వారా ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. టేక్మాల్ మండలం చంద్రు తండాలో కలెక్టర్ మంగళవారం పర్యటించారు . 256 మంది రైతులు పండిస్తున్న లాభసాటి కూరగాయల సాగును పరిశీలించి. రైతులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తారని రైతే దేశానికి వెన్నుముక అనే నినాదానికి నిదర్శనంగా చంద్రుతండా నిలుస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గ చూపుతూ లాభసాటి కూరగాయల పెంపకంతో కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ సేంద్రీయ ఎరువులతో పెంచడంతోపాటు, తోటలు కూడా ఎంతో ఆరోగ్యవంతంగా పెరగడం నాణ్యతగల కూరగాయలు రైతులే స్వయంగా మార్కెట్ కు తీసుకుని వెళ్లి వ్యాపారం నిర్వహించుకుని లాభాలు పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రూపంలో స్ప్రింక్లర్స్ అందించడం జరిగిందని అదేవిధంగా వ్యవసాయ అధికారులు రైతులకు కూరగాయల సాగుకు సంబంధించిన మెళుకువలు అందించడం ద్వారా ఆర్థిక చేయూత కలుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. వ్యవసాయ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అడుగులు వేస్తూ, సంప్రదాయ మూస పద్ధతులకు స్వస్తి పలుకుతున్న రైతులు ఇప్పుడు లాభాల బాట పడుతున్నారని,ఎంతోమంది రైతులు సాగును లాభసాటి వ్యాపారంగా మలుచుకుంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంటలను పండించే విధంగా అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచి స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శివారెడ్డిపేట సోషల్ వెల్ఫేర్ విద్యాలయంలో ఘనంగా సంక్షేమ వారోత్సవాలు



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా శివారెడ్డి పేట ఉన్నత పాఠశాల,కళాశాలలో తెలంగాణ సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం క్విజ్, వ్యాసరచన, డిబేట్, డ్రాయింగ్ వంటి వివిధ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో దాదాపు 192 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏ ఎస్ డబ్ల్యూ ఓ) ప్రశాంత్ అభినందనలు తెలియజేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు చేపట్టండి

**- అబ్దుల్లాపూర్ మెట్టు రెవెన్యూ అధికారులకు ఎలిమినేటి నరసింహారెడ్డి విజ్ఞప్తి**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలో గల ప్రభుత్వ భూములు భావి తరా లకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో ప్రభుత్వ భూములపై కన్నేసి కబ్జాకు పాల్పడుతున్న కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టి కబ్జా దారుల చెరలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని బిజెపి పార్టీ 53,56 డివిజన్ల జిహెచ్ఎంసి(తుర్కయంజాల్ మున్సిపాలిటీ) అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి అబ్దుల్లాపూర్ మెట్టు మండల రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండల రెవెన్యూ కార్యాలయంలో బిజెపి పార్టీ నాయకులతో కలసి ఆయన అబ్దుల్లాపూర్ మెట్టు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.అనంతరం ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవ డంతో అన్యాక్రాంతం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో భూ కబ్జాదారుల చెరలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు రెవిన్యూ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు మంచు గడ్డ లాగా కరిగిపోతున్నాయని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా వాటిని రెవెన్యూ అధికా రులు సంరక్షించాలని వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కొత్త రామ్ రెడ్డి, బచ్చి గళ్ళ రమేష్, సానం అర్జున్ గౌడ్, నందగిరి సురేష్, కొలను రవీందర్ రెడ్డి, గుండా కృష్ణ,ఏటెల్లి శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అయిలా పండరినాథ్ అవార్డు అందుకున్న మోహన్ బైరాగి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** అభినందన కల్చరల్ సొసైటీ, పెంబర్తి జనగామ జిల్లా వారి అయిలా పండరినాథ్ స్మారకలిఅవార్డును తెలంగాణ ఉద్యమకారుడు, కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి అందుకు న్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో జనగామ కవులు కళాకారుల ఐక్య వేదికలిఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, శ్రీమతి నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ మాచర్ల బిక్షపతి, రవీందర్ రావు,హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ, అయిలా సోమనర్సిమ చారి తదితరులు కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి కి అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తు.. తెలంగాణ ఉద్యమ సాహిత్య యోధుడు తెలంగాణ రాష్ట్ర సాధనలో కళ, సాహిత్యం, ప్రజా ఉద్యమాలతో అనుబంధం కలిగిన వ్యక్తులలో ఒకరు మోహన్ బైరాగి అని అన్నారు.1976 జనవరి 15న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అంతప్పగూడ గ్రామం కమ్మరి శంకరమ్మ, సంగమేశ్వరచారి రెండవ సంతానంగా, హైదరాబాద్ కూకట్‌పల్లిలో పుట్టి పెరిగారని అన్నారు.జి. కృష్ణ మాట్లాడుతూ భార్య పద్మ, కొడుకు వెంకట్, కూతురు వెన్నెలతో హైదరాబాద్ కూకట్పల్లి లో ఉంటున్న మోహన్ బైరాగి 1996 నుండి ప్రజా ఉద్యమాల్లో, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని,తెలంగాణ అస్తిత్వం, అమరవీరుల గాథలు, ప్రజా సమస్యలు, ఆస్తిత్వ వాద పోరాటాలు -- ఇవన్నీ ఆయన రచనల్లో ప్రధాన ఇతివృత్తాలుగా నిలిచాయని తెలిపారు. సాహిత్య ప్రస్థానం 1998లో ప్రారంభమైందని, అప్పటి నుండి అమరవీరులపై, తెలంగాణ ఉద్యమంపై, సామాజిక అంశాల పై ఇప్పటి వరకు సుమారు 70 పాటలు 30 కవితలు రచించారు.మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా పని చేశారని, కొన్ని నెలల పాటు జైలు జీవితం గడపడం జరిగిందని తెలిపారు. అయిలా సోమ నర్సింహా చారి మాట్లాడుతు మోహన్ బైరాగి రచనలు సామాజిక, ఉద్యమ ప్రేరణతో కూడిన స్వభావాన్ని తెలియజేస్తున్నాయని, ఆయన రచనలు ప్రధానంగా ఉద్యమ వేదికలు, సభలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పలువురు గాయకులు గానం చేశారని అన్నారు.

ఆయన సాహిత్యంపై ప్రభావం చూపిన కవులు, రచయితలలో శ్రీశ్రీ, గద్దర్, వంగపండు, గోరటి వెంకన్న, మిత్ర, అసుర వంటి ప్రగతిశీల, ప్రజా సాహిత్య దిగ్గజాలు ఉన్నారని, మోహన్ బైరాగి రచనల్లో పోరాటస్ఫూర్తి, జనవాద దృక్పథం స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు.

డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతు.. అంతప్ప గూడ చంద్రమోహన్ ప్రజా ఉద్యమ సాహిత్యంలో మోహన్ బైరాగి పేరుతో అనేక రచనలు చేశారని తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత కూడా ఆయన క్రియాశీలకంగా ఉన్నారని అన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఎస్‌సిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడిగా, తెలంగాణ సినిమా వేదిక ప్రధాన కార్యదర్శిగా, కీలక పాత్ర పోషిస్తున్నారని,ఉద్యమ కళాకారుల హక్కులు, పెన్షన్లు, ఉద్యోగాలు, సౌకర్యాల కోసం ధర్నాలు, పోరాటాల్లో చురుకుగా పాల్గొంటు. త్యాగాల తెలంగాణను గుర్తుచేస్తూ, ఉద్యమ స్ఫూర్తిని కాపాడుతూ ఆయన నిరంతరం పోరాడుతున్నారు.మోహన్ బైరాగి ఒక కవి మాత్రమే కాదు -- ప్రజా ఉద్యమ యోధుడు, సాంస్కృతిక కార్యకర్త, జర్నలిస్ట్. తెలంగాణ అస్తిత్వాన్ని పాటలు, కవితల ద్వారా బలోపేతం చేసిన ఆయన రచనలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.ఆయన సాహిత్యం జనజీవనంలో భాగమైందని తెలంగాణ సాధనలో ఆయన వంటి కళాకారుల కృషి ఎన్నటికీ మరచిపోలేనిదని అన్నారు.అవార్డు గ్రహీత మోహన్ బైరాగి మాట్లాడుతూ ఈ అవారు తన పై మరింత బాధ్యత పెంచిందని, అభినందన కల్చరల్ సొసైటీ, పెంబర్తి వారికి, జనగామ కవులు కళాకారుల ఐక్య వేదిక వారికి ధన్యవాదాలు తెలియజేసారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

**- రోగులకు మెరుగైన వైద్యం అందించాలి - వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**





**బంట్వారం ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని వికారాబాద్ జిల్లా దీపక్ తివారి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని పలు కార్యాలయాలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ షాపులను తనిఖీ చేసి 3 నెలల ఉచిత రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పాలు రికార్డులను తనిఖీ చేసి, ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.కేజీబీవీ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. వేసవి సెలవులలో విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. అక్కడి నుంచి రైతు వేదికను సందర్శించి అక్కడ కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రేణుక దేవి, ఎంపీడీవో రాములు, తాసిల్దార్ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రావ్య, కేజీబీవీ ఎస్ఓ శైలజ తదితరులు ఉన్నారు.

# కేజివిబి బాలంపేట్‌లో షీ టీం అవగాహన కార్యక్రమం






**- మహిళల భద్రతపై పోలీసుల చైతన్యం**

**దౌల్తాబాద్ ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ స్నేహా మెహ్రా, అలాగే పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు దౌల్తబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేజివిబి బాలంపేట్ పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు తోపాటు ఉపాధ్యాయులకు మహిళల భద్రత, చట్టాలు అలాగే సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, అత్యవసర సహాయ నంబర్లు డయల్ 100, షీ టీం-181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై (హెల్ప్‌లైన్ 1930) విస్తృతంగా వివరించారు. విద్యార్థినులు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీవిబి పాఠశాల ఎస్.జ్యోతి, ఉపాధ్యా యులు, విద్యార్థినులు, షీ టీం సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ - ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయిన్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. మంగళవారం పికెట్‌లోని తన కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి కేటాయించిన మొబైల్ ఫోన్లను 29 మంది అంగన్వాడీ టీచర్లకు ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల వివరాలు, పౌష్టికాహార పంపిణీ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ప్రభుత్వం ఈ స్మార్ట్‌ఫోన్లను అందిస్తున్నదని తెలిపారు. అంగన్వాడీ సేవల్లో ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. పోషణ మాసం సందర్భంగా పోస్టర్లను విడుదల చేసిన ఆయన, సరైన పోషణతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి డా. జె. స్వప్న, బ్లాక్ కోఆర్డినేటర్ సరిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు







**- మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి**

**కొత్తూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** మల్లాపూర్ లో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్,మల్లాపూర్ ఎస్సి వాడ,రెడ్డిపాలెంలో సుమారు 200 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ నిధులతో గ్రామంలోని అన్ని వీధులలో నూతన టెక్నాలజీతో రూపొందిన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు.రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాణి,ఉప సర్పంచ్ స్వరూప, వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి, వరుణ్ గౌడ్, సురేందర్ రెడ్డి, సంతోష, స్వాతి రాజేష్,జార్జి రెడ్డి, గ్రామస్తులు భరత్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, చిర్ర దర్శన్, చిర్ర సుధాకర్, చిర్ర నరసింహారావు, చిర్ర భుజమయ్య,నరసింహ, చిరుగురు అర్జునయ్య, ప్రకాష్, కృష్ణయ్య, దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

చెరువు సుందరీకరణ పనులపై కాంట్రాక్టర్లకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే








**బోయిన్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టిన తిరుమలగిరి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం అధికారు లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.చెరువు చుట్టూ జరుగుతున్న సివిల్ పనులు, నిర్మాణంలో ఉన్న వాకింగ్ ట్రాక్, ఇతర సుందరీకరణ కార్యక్రమాలను ఆయన సమీక్షించి అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెరువు కంటోన్మెంట్ పరిధిలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందన్నారు.నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి చెరువును త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చెరువు చుట్టూ పచ్చదనం పెంపు, ఆధునిక లైటింగ్ ఏర్పాటు, సందర్శకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. అదేవిధంగా, పనులకు సంబంధించి ఎలాంటి అనుమతులు కావాలన్నా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో ముచ్చటించి వారి అభిప్రాయాలను, అభ్యంతరాలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని పనులు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులపై కలెక్టర్‌తో కలిసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి, కలెక్టర్ దీపక్ తివారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గంలో కొనసాగుతున్న పలు పెండింగ్ అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ భేటీతో నియోజకవర్గ ప్రజల్లో ఆశలు నెలకొన్నాయి.

## జనగణన తొలి దశ శిక్షణ పూర్తి



**పరిగి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** పరిగి గ్రామీణ ప్రాంతానికి సంబంధించిన జనగణన తొలి దశ శిక్షణ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. పరిగి జడ్పిహెచ్ఎస్ నెం.1 పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో గణనాధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఛార్జ్ అధికారి/తహసీల్దార్ వెంకటేశ్వరి ఆధ్వర్యం వహించగా, అదనపు ఛార్జ్ అధికారి & డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ సమన్వయం చేశారు. క్షేత్ర శిక్షణా సిబ్బంది రాజేష్ రాథోడ్, బి. శ్రీనివాస్ శిక్షణ అందించారు. అలాగే గణన సిబ్బంది, సూపర్‌వైజర్లు, రెవెన్యూ సిబ్బంది లక్ష్మీకాంత్ రెడ్డి, టి.ఏ. సంతోషిని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**పేర్కంపల్లి గ్రామ సర్పంచ్ నిరటి నర్సిములు**



**యాలాల (ఏప్రిల్ 21) ప్రజా జ్యోతి :** మండలంలోని పేర్కంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న కూలీలకు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ (రా=రా) ప్యాకెట్లను మంగళవారం గ్రామ సర్పంచ్ నీరటి నర్సిములు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండాకాలంలో ఉపాధి కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అధిక ఉష్ణోగ్రతల సమయంలో పనిచేసే వారు తరచూ నీరు తాగడం,తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం,మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం అవసరమన్నారు.అలాగే శరీరంలో నీరసం,అలసట వంటి సమస్యలను నివారించేందుకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని వినియోగించడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్,వార్డు సభ్యులు కుర్వ అనిత, భారతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ నిరటి రాంచందర్, పేర్కంపల్లి తండా సర్పంచ్ నేనావత్ శాంతిబాయి. వార్డు సభ్యులు రేణుక బాయి, శాంతిబాయి, మేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప చేస్తుంది

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** క్రీడలు శారీరక మానసిక వికాసానికి వ్యక్తుల మధ్య రాష్ట్రాలు దేశాల మధ్య కూడా అవినాభావ సంబంధాలు నెలకొల్పడానికి దోహదపడతాయని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఇటీవల సనత్ నగర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మూసాపేట హనుమాన్ వ్యాయామశాల తరపున పాల్గొన్న పాతపల్లి శివశంకర్ 59 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కూకట్ పల్లి లో గల శ్రీ హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రమేష్‌నీ మర్యాద పూర్వకంగా కలవగా శాలువాతో శంకర్‌ను సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని మరిన్ని మెడల్స్ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, శ్రీనివాస్, రామారావు, అక్బర్, నరేందర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో తప్పులకు ఆస్కారం ఇవ్వద్దు

## కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి ) జనగణన– 2027లో వివరాలను తప్పులు లేకుండా.. పారదర్శకంగా నమోదు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీ



లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ.. తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలన్నారు. డిజిటల్ సర్వేపై అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. గత సర్వేల్లో పాల్గొన్న సిబ్బంది అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని తెలిపారు. రెండవ దశ ఫిబ్రవరి 2027లోవ్యక్తులవారీగా సమాచారం సేకరిస్తారని పేర్కొన్నారు. అధికారులు ప్రతి కుటుంబం వివరాలు పక్కగా సేకరించి నమోదు చేయాలని సూచించారు. అందరు వివరాలు గోప్యంగా స్పష్టం చేశారు. జనగణను సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లు బాధ్యత విధంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ నిబంధనలు పాటిస్తూ సర్వే పూర్తి చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్.. ఇద్దరి అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి-జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రభంజనం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి ) సోమవారం ప్రకటించిన ఐఐటి–జెఇఇ మెయిన్స్–2026 ఫలితాలలో జాతీయ స్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరిలో యం. సిరిచందన 143, టి. సాయి సిరి 164, యం. శ్రీసంజన 1008, కె. అభినవ్ 1141, కె. నిఖిల్ 2010,వి . కీర్తన 5699, సి హెచ్ కీర్తన 7074, యం. శ్రీరాంరెడ్డి 14515,



భూక్య శ్రీవిద్య 15870, గుగ్లవత్ యోగేశ్వర్ 17557, గుర్లవత్ పల్లవి 19745. ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు.జె ఈ ఈ మెయిన్స్ పరీక్షకు హాజరు అయిన వారిలో 50% మంది విద్యార్థినీ, విద్యార్థులు ఐ.ఐ.టి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంలో శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించిందని విద్యాసంస్థల చైర్మన్ రమేష్ రెడ్డి తెలిపారు . అనునిత్యం పర్యవేక్షణ మరియు జే.ఈ. ఈ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడం వలన ఈ రోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగా మన్నారు.శ్రీ చైతన్య విద్యార్థులు ఐఐటి మరియు మెయిన్స్లో సీట్లు సాధించడంలో తమ సత్తా చాటారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షలో కూడా జాతీయ స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటిలో సీట్లు సాధిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.మెయిన్స్ –2026 లో అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందించారు ప్రతి ముగ్గురిలో ఇద్దరిని అడ్వాన్స్డ్ కు క్వాలిఫై అయ్యేలా తీర్చిదిద్దిన ఘనత శ్రీచైతన్యదేనని తెలిపారు.ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన ఆధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఎజియం శ్రీనివాస్ అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలకు ఉపశమనం కోసం మజ్జిగ పంపిణి

## మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి): వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించేదు కోసం ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమం చేపట్టినట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల



శ్రీనివాస్ తెలిపారు. మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వేసవి కాలం దృష్టిలో ఉంచుకోని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రహదారులపై వెళ్లే ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులకు, ప్రజలకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు మద్దికట్ల స్రవంతి, ఎల్లెంకి వంశీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ స్థానం కోసం రేవంత్ రెడ్డి తాపత్రయం

## జమిలి ఎన్నికల్లో బి జె పి గెలుస్తుందనే భయం రేవంత్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి ) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్థానం కోసం రేవంత్ రెడ్డి తాపత్రయపడుతున్నారని ఆరోపించారు.
మంగళవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులపై విపక్షాల వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు.రాహుల్ గాంధీపై ప్రజల్లో విశ్వాసం తగ్గిందని, ఆ స్థానాన్ని ఆక్రమించాలనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి రాజకీయ డ్రామాలు చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. జమిలి ఎన్నికలు వస్తే తెలంగాణలో బీజేపీ విజయం ఖాయమనే భయం రేవంత్ రెడ్డిని వెంటాడుతోందన్నారు.
డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని చెప్పడం వెనుక కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచాలని కేంద్రం నిర్ణయించిందని, ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని





వివరించారు. అయినప్పటికీ కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ వంటి పార్టీలు అడ్డుపడుతున్నాయని అన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా విపక్షాలు పెద్ద తప్పు చేశాయని బండి సంజయ్ విమర్శించారు. వారి దృష్టిలో మహిళలంటే కేవలం సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, డింపుల్ యాదవ్, కనిమొళి వంటి నేతలే అని విమర్శించారు. సాధారణ మహిళలు చట్టసభల్లోకి వస్తే కుటుంబ ఆధారిత పార్టీలకు ముప్పు ఏర్పడుతుందని భావించి ఈ బిల్లును అడ్డుకుంటున్నారని అన్నారు.
పార్లమెంట్‌లో గంట సమయం ఇస్తే డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టి దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హామీ ఇచ్చినప్పటికీ, విపక్షాలు వినిపించుకోకుండా అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు.
ఇక బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉందన్న ఆరోపణలను ఆయన ఖండించారు. బీఆర్ఎస్‌తో కలిసి అధికారాన్ని పంచుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఐ ఐ టి జె ఈ ఈ మెయిన్స్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులకు ర్యాంకుల పంట

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి ) ఐ ఐ టి జె ఈ ఈ మెయిన్స్ ఫలితాల్లో అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు జాతీయ







స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి ర్యాంకుల పంట పండించారు.ఎం. శ్రీపార్టీష్ 29వ ర్యాంకుతో అత్యుత్తమ స్థానం సాధించగా, సి.హెచ్. లక్ష్మీహాసిని 116వ ర్యాంకు, సి.హెచ్. పూర్ణచంద్ 138వ ర్యాంకు, ఎస్. వర్షినిరెడ్డి 211వ ర్యాంకు, ఎన్. రత్నప్రకాశ్ 239వ ర్యాంకు, పి. అక్షయ 250వ ర్యాంకు, ఎ. కీర్తన 274వ ర్యాంకు సాధించారు. అలాగే యు. సిద్దీశ్వర్ (459), కె. ధనుష్ (556), కె. నచికేత్ (593), బి. లిఖిత్సాయి (737), యమ్. వశిష్ట (884), కె. ప్రజ్ఞాన్ (991), రెడ్డి శ్రీకర్ (1000) ర్యాంకులు సాధించి సంస్థకు మరింత కీర్తి తెచ్చారు.మొత్తంగా 1000 లోపు 14 ర్యాంకులు, 2000 లోపు 18 ర్యాంకులు, 5000 లోపు 35 ర్యాంకులు సాధించడం విశేషం. అదేవిధంగా 450 మంది విద్యార్థులు ఐ ఐ టి అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారు.రాబోయే ఐ ఐ టి అడ్వాన్స్ పరీక్షకు ఎంపికైన విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు . పటిష్ట ప్రణాళిక, నాణ్యమైన బోధన, నిరంతర పర్యవేక్షణతో పాటు విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు.ఐ ఐ టి, నీట్, ఎఫ్ సెట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ విద్యార్థులు రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు.ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.అలాగే ఈ విజయానికి సహకరించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే ఐ ఐ టి అడ్వాన్స్ పరీక్షలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీ సంస్థల్లో సీట్లు సాధిస్తారని నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాచర్లబొప్పాపూర్ ,తిమ్మాపూర్ గొల్లపల్లిలో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం



ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ మరియు రాచర్ల తిమ్మాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. బొప్పాపూర్ మార్కెట్ యార్డులో సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ప్రారంభించారు .తిమ్మాపూర్ కోఆపరేటివ్ సొసైటీ లో గ్రామ సర్పంచులు వ్యవసాయ పర్సస్ సహకార సంఘం అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ సహారా బేగం మార్కెట్ కమిటీ సభ్యులు గ్ వివిధ గ్రామాల సర్పంచులు అందే సుభాష గీతాంజలి రాజేందర్ గిరిధర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసయ్య లక్ష్మారెడ్డి తాసిల్దార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి;
పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. పొన్నవేణి వినోద్ – సదయ్య యాదవ్ దంపతుల కుమార్తె పావని వివాహం సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ బియ్యం మరియు పెళ్లి కూతురు పావనికి పెళ్లి చీరను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో



కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కారే శారద శ్రీనివాస్, ఎంచర్ల అంజయ్య, దాడి రమేష్, కొయ్యడ కళ్యాణ్, కేసవేణి హరీష్, అప్పల హరీష్, కారే నరేష్, చెగొండ శ్రావణ్, నెల్లి సందీప్, గుండా సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

## -గంభీరావుపేటమండలంలోని పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## -మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ

గంభీరావుపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలంలో గోరంటాల, నాగంపేట, ముస్తఫా నగర్, నర్మల , కొత్తపల్లి,





గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, సర్పంచులు మద్దుల రాజిరెడ్డి, బండ సుకన్య, ఎర్రం లతిక, అర్చన, నాగపురి బాలరాజ్ గౌడ్, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.. కొనుగోలుకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో ఏపిఎం జయసుధ, మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో చందుపట్ల రాజిరెడ్డి ,రాష్ట్ర బీసీ అధికారి ప్రతినిధి పర్ష హనుమాన్లు, కొమిరిశెట్టి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజం, కొమిరిశెట్టి లక్ష్మణ్, ఎర్ర మంజిరెడ్డి, మేడ భాస్కర్ , గుర్రం రాజు గౌడ్ ,నాయకులు అంజా గౌడ్, రైతుల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు.

వేములవాడ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి.
వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ—— రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధర అందిస్తూ కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. గ్రేడ్–ఏ



రకానికి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘ స్వామి, సోహినేని కర్ణాకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖమ్మం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో గ్రాడ్యుయేషన్ డే,పోషణ పక్షం,బాలమేల నిర్వహణ

ధర్మారం ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి న్యూస్): మండలంలోని పత్తిపాక గ్రామంలో అంగన్వాడి సెంటర్–1లో చిన్నారుల అభివృద్ధికి దోహదపడే



పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అంగన్వాడి టీచర్ నీలం వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే,పోషణ పక్షం,బాలమేల కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రీ–స్కూల్ పూర్తి చేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వారిని ప్రోత్సహించారు.చిన్నారుల విద్యాభ్యాసంలో ఇది ఒక ముఖ్యమైన దశగా భావిస్తూ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.అలాగే పోషణ పక్షం కార్యక్రమం ద్వారా పిల్లలకు సమతుల ఆహారం,ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.తల్లులకు కూడా పోషకాహారం,శుభ్రత,పిల్లల ఆరోగ్యం గురించి వివరించారు.బాలమేల కార్యక్రమంలో చిన్నారులు పాటలు,నృత్యాలు,ఆటలు ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.పిల్లల ప్రతిభను వెలికి తీసేలా టీచర్లు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ నీలం వరలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా సాగడంలో సహకరించిన తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి, ఉప సర్పంచ్ పూసాల మల్లేశం,వార్డు సభ్యులు ఎదుల్ల.అంజయ్య,రేషవేణి మహేష్, కర్నె. నరేష్, ఎల్మదాసరి అంజమ్మ, కార్యదర్శి కిరణ్ కుమార్,ఎం.ఎల్.హెచ్.పి శ్రీలత, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి,తట్ల.పద్మ,ఆశా వర్కర్ మమత,తల్లులు గర్భిణీ స్త్రీలు,బాలింతలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మార్గదర్శకంలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

వేములవాడ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తుర్క కాశ కమ్యూనిటీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మున్సిపల్ అధికారులతో కలిసి చైర్మన్ పుల్కం రాజు అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. ప్రభుత్వం అందజేసే టూల్ కిట్లు మరియు జనరేటర్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులతో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుచు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నా రని ఆయన మార్గదర్శకంలోనే అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్ర భుత్వ ఫలాలు నేరుగా అందుతు న్నాయని స్పష్టం చేశారు. వేములవాడ మున్సిపల్ పరిధి నుంచి మొత్తం 64 మంది దర ఖాస్తు చేసుకోగా నేడు జరిగిన ముఖాముఖి ఇంటర్వ్యూలకు 37 మంది హాజరయ్యారనితెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేకచొరవవల్లతుర్క కాశ కమ్యూనిటీకి చెందిన వారికి ఉపాధి కల్పించేందుకు పరికరాల పంపిణీకి శ్రీకారం చుట్టామని చై ర్మన్ వివరించారు. క్షేత్రస్థాయిలో అర్హత ఉన్న పేదవారి కి ఎమ్మెల్యే సహకారంతో న్యాయం చేస్తామని ఎంపిక ప్రక్రియలో ఎక్కడాజాప్యం లేకుండాపారదర్శకతపాటిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే



నాయకత్వంలో వేము లవాడ నియోజకవర్గాన్ని సంక్షే మంలో ఆదర్శంగా నిలుపుతామ ని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ భూల క్ష్మి,అధికారులుసిబ్బందికమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సంకపల్లి సుమలత సుధాకర్ శర్మ బి ఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా

గంభీరావుపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కేంద్రంలో చెందిన సంకపల్లి సుమలత సుధాకర్ శర్మ మంగళవారం రోజున టిఆర్ఎస్ పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేశారు. వారు మాట్లాడుతూ, మేము పార్టీకోసం టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి దాదాపు 25 సంవత్సరాలు పార్టీ అభి. వృద్ధికి తెలంగాణా ఉద్యమంలో చురుకుగా. పాల్గొని దాదాపు 33 కేసులు పైగా ఎదుర్కోని పార్టీకి సేవలందించినాము . కానీ మాకు బిఆర్ఎస్ పార్టీ నుంచి తగినంత



గుర్తింపు లేక పోయాము. ఆర్థికంగా, శారీరకంగామానసికంగా చాలానష్టపోయాము.బ్రాహ్మణ కులానికి చెందిన మేముఎన్నోసాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని, చాలా బాధలు పడ్డాము. కాని బిఆర్ఎస్ పార్టీనుంచి ఎటువంటి సహాయం) సుఅందక పోవటం మమ్మల్ని చాలా మనోవేదనకు గురిచేసింది అని అందుకే పార్టీలో ఉండలేక పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశామని తెలిపారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా మొక్కజొన్న కొనుగోలు చెయ్యాలి

– ఖమ్మం-బోనకల్ రహదారిపై రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల నిరసన





**చింతకాని ఏప్రిల్ 21ప్రజాజ్యోతి ప్రతినిధి :**26 క్వింటాల నిబంధన లేకుండా రైతు పండించిన మొక్కజొన్న మొత్తం కొనుగోలు చేయాలి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఖమ్మం బోనకల్ రహదారిపై నాగులవంచ దగ్గర భారీ రాస్తారోకో ప్రభుత్వం రైతులు పండించిన మొక్కజొన్న ఎలాంటి నిబంధన లేకుండా కొనుగోలు చేయాలని కింటాలు వేసిన మొక్కజొన్నలు లారీల ద్వారా తీసుకువెళ్లాలని బస్తాలు కొరత లేకుండా అందించాలని కోరుతూ ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి నాగులవంచ దగ్గర తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ రాస్తారోకోని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ ఒకపక్క ప్రభుత్వం మార్కెట్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాము రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని ప్రకటన లిస్టు మొక్కుబడిగా కేంద్రాలను ఓపెన్ చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కేవలం ఒక ఎకరాకు 26 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు మరి రైతు ఎకరాకు 40 నుంచి 50 కింటాలు మొక్కజొన్న పండించారు మిగతా మొక్కజొన్నలు ఎవరికి అమ్ముకోవాలి అని ప్రశ్నించారు కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాలు లేక రైతులు సొంత డబ్బులతో బస్తాలు కొనుకుంటున్నారని రైతులు అదనం భారం పడుతుందని కొనుగోలు చేసిన మొక్కజొన్నలు మొక్కజొన్నలు రోజులు తరబడి 15 20 రోజులు కల్లాల్లోనే ఉంచుతున్నారని అధికారులు అడిగితే లారీలు దొరకడం లేదు అని చెప్తున్నారు ఇటువంటి అకాల వర్షాలకు రైతులు పంటను కాపాడుకోవడం కోసం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు మొక్కజొన్న కాటాలు వేయకపోవడం వల్ల వేసిన మొక్కజొన్నలు ఎగుమతి చేయకపోవడం వల్ల అకాల వర్షాలకు పంట నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే జిల్లా అధికారులు ప్రభుత్వ స్పందించి లారీలు తెప్పించి కాటాలు వేసిన మొక్కజొన్నలు ఎగుమతి చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మొక్కజొన్న పంటను మధిర నియోజకవర్గంలో పండించారని సుమారు లక్షన్నర ఎకరాలు పంట వేయడం జరిగింది నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా ఉన్న భట్టి విక్రమార్క తన సొంత నియోజకవర్గ రైతుల్ని ఇలా ఇబ్బందులు పాలు చేయడం సరైనది కాదు మధుర రైతుల మీద వారి సమస్యల పైన భట్టి విక్రమార్క స్పందించి ఎకరాకు 26 క్వింటాళ్ల నిబంధన తొలగించి మొత్తం పంటను కొనుగోలు చేసే విధంగా మార్క్ఫెడ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు లేనిపక్షంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుదామని హెచ్చరించారు ఈ రాస్తారోకో కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు తోటకూర వెంకట నరసయ్య రైతు సంఘం మండల నాయకులు ఆలస్య రవి బల్లి చిన్న వీరయ్య మడిపల్లి కిరణ్ బాబు ఆళ్ల మాధవరావు రౌతు అప్పారావు బండి నరేష్ ఓబన బోయిన బోయిన అచ్చయ్య గడ్డం కోటేశ్వరరావు కూచిపూడి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పోరాటంతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

– కొనుగోలు కేంద్రంలో రైతులు సమన్వయంతో వ్యవహరించాలి

– 26 క్వింటాల పరిమితిని ఎత్తివేయాలి – మిగిలిన పంటను ఎవరికి అమ్మాలి – కోరుతున్న రైతులు

– ముష్టికుంట్ల, రావినూతల గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన బండారు, కర్నాటి





**బోనకల్, ఏప్రిల్ 21) ప్రజా జ్యోతి):** రైతులు పోరాటంతో సాధించుకున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. దీంతో రైతుల ఆనందం ఆకాశాన్ని వంటిది. మండల పరిధిలోని ముష్టికుంట్ల, రావినూతల సొసైటీ పరిధిలో గల రైతులు సోమవారం భారీ ఎత్తున ఆందోళన నిర్వహించడంతో వెంటనే జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాలతో ముష్టికుంట్ల సొసైటీలో కొనుగోలు కేంద్రాన్ని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు తో కలిసి మంగళవారం ప్రారంభించారు. అదేవిధంగా రావినూతల సొసైటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బోనకల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మొక్కజొన్నలను కొనుగోలు చేసేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, సహకారం పూర్తిగా తాము అందిస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం రైతులు వ్యవహరించాలని కోరారు. బోనకల్ మండలంలో తొమ్మిది సహకార సంఘాలు ఉండగా ప్రస్తుతం బోనకల్, లక్ష్మీపురం, కలకోట సహకార సంఘాలలో కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయని, ప్రస్తుతం రావినూతల, ముష్టికుంట్ల సహకార సంఘాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. ప్రైవేటు వ్యాపారులు రూ.1750 నుంచి రూ. 1800 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దీనివలన తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వారికి వివరించారు. క్వింటాకు సుమారు రూ. 600 రూపాయల వరకు నష్టపోతున్నామని తెలిపారు. ఎకరానికి 26 క్వింటాల పరిమితిని పూర్తిగా ఎత్తివేసి రైతుల వద్ద ఉన్న పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని రైతులు వారిని డిమాండ్ చేశారు. తమ నుంచి సగం పంటను కొనుగోలు చేస్తున్నారని, మిగిలిన పంటను ఎవరికి అమ్ముకోవాలని దీని వల్ల కూడా తాము ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, ముష్టికుంట్ల, రావినూతల సర్పంచ్ లు పిల్లలమర్రి నాగేశ్వరరావు, భూక్యా బద్రు నాయక్, ఉప సర్పంచ్ లు అమరేసి సీతయ్య, దొండపాటి సత్యనారాయణ, బీఆర్ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ముష్టికుంట్ల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వట్టి కొండ రామకృష్ణ, రావినూతల మాజీ సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రయత్నాలకు కార్పొరేషన్ సహకారం శూన్యం?

– ట్రాఫిక్ నియంత్రణలో సమన్వయం లోపం బహిర్గతం

– బస్టాండ్-సూపర్ బజార్-ఓల్డ్ డిపో మార్గంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు

– ఇప్పటికే అరైవ్-అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతున్న పోలీస్ శాఖ

– తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం










**కొత్తగూడెం, ఏప్రిల్ 21 ( ప్రజాజ్యోతి )** కొత్తగూడెంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అరైవ్--అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు ఇస్తూ ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నారు. ఈ ప్రయత్నాలకు అనుగుణంగా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పట్టణంలోని ఫుట్‌పాత్‌లు భారీగా ఆక్రమణలకు గురవ్వడంతో పాదచారులు రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీని వల్ల రోడ్డు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ నుంచి సూపర్ బజార్, ఓల్డ్ డిపో వరకు ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయాల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. షాపులు, హోటళ్ల వద్ద వాహనాలు రోడ్లపైనే నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింతగా పెరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ కార్పొరేషన్ నుంచి తగిన చర్యలు లేకపోతే సమస్యలు పరిష్కారం కావడం కష్టమని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులు స్పందించి ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి పార్కింగ్ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. లేకపోతే రానున్న రోజుల్లో కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

**ప్రతి వాహనదారుడికి భద్రత సందేశం చేరవేస్తున్న పోలీస్ శాఖ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా అరైవ్--అలైవ్ కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించేలా సూచనలు అందిస్తూ ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ కృషి కొనసాగుతోంది. ఈ కార్యక్రమాలు జిల్లా ప్రజల్లో చైతన్యం పెంచుతూ మంచి స్పందన పొందుతున్నాయి. పోలీస్ శాఖ తీసుకుంటున్న ఈ ముందడుగు చర్యలను జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

**కార్పొరేషన్ సహకారం లేకపోతే ట్రాఫిక్ నియంత్రణ కష్టమే**

కార్పొరేషన్--పోలీస్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఒకవైపు పోలీసుల చర్యలు కొనసాగుతున్నప్పటికీ, మరోవైపు కార్పొరేషన్ నుంచి సరైన సహకారం లేకపోవడం వల్ల సమస్యలు పూర్తిగా నియంత్రణలోకి రావడం లేదు. రోడ్లపై అక్రమ పార్కింగ్, అడ్డదిడ్డంగా నిలిపే వాహనాలు, ఫుట్ పాత్ ఆక్రమణలు వంటి అంశాలు ట్రాఫిక్‌ను మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. రెండు శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపడితేనే కొత్తగూడెం పరిస్థితి మెరుగుపడే అవకాశముందని ప్రజలు భావిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలపై పోలీస్ శాఖ అధికారులు, కార్పొరేషన్ అధికారులు తక్షణమే సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా నూతి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి ఏప్రిల్21(ప్రజా జ్యోతి)** ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ జన్మదిన వేడుకలను పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి,నూతి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీని ఇంకా అభివృద్ధిలో నడిపించడానికి దేవుడు అష్టైశ్వర్యాలు,ఆరోగ్యం అందించాలని,ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను
# పరిశీలించిన మార్క్‌ఫెడ్ డిఎమ్ఓ శ్యామ్ కుమార్



**చింతకాని ఏప్రిల్ 21ప్రజాజ్యోతి ప్రతినిధి :**ఈ సందర్భంగా మత్కేపల్లి ఎఎమ్ సి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మొక్కజొన్నల రవాణా కోసం లారీలు సంఖ్య పెంచి, కటాలు పూర్తయిన ధాన్యాన్ని గోదాములకు తరలించాలని కోరారు. అలాగే, మొక్కజొన్నల కొనుగోలుపై ఉన్న పరిమితిని ఎత్తివేసి, రైతులు పండించిన మొత్తం పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిఎమ్ఓ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా డిఎమ్ఓ శ్యామ్ కుమార్ స్పందిస్తూ , ప్రస్తుతం తెలంగాణలో మత్రమే మొక్కజొన్నల కొనుగోలు కొనసాగుతోందని తెలిపారు. త్వరలోనే లారీలు సంఖ్యను పెంచి స్టాక్‌ను తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, అలాగే కొనుగోలు పరిమితి నిబంధనల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఒ గంగాధర్, సొసైటీ స్పెషల్ ఆఫీసర్ సుదీర్ కుమార్, సిఇఒ శ్రీనివాసరావు,ఎడి విజయ్ చందన్, ఎఒ మనస, ఎఇఒ కల్యాణి మరియు సొసైటి సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**కల్లూరు ఏప్రిల్21(ప్రజా జ్యోతి)** అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను మంగళవారం నిర్వహించారు. కల్లూరు 2,3 అంగన్వాడి కేంద్రాలలో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఘనంగా నిర్వహించిన అనంతరం, ఆమె మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు నేర్పించిన పలు అంశాలపై పరిశీలించి రూపొందించిన అభివృద్ధి పరిశీలన పత్రాలను తల్లిదండ్రులకు అందజేశామన్నారు. శారీరక, ఉద్వేగ అభివృద్ధి, మేధో వికాసం తదితర అంశాలను పరిశీలించి చిన్నారులకు ప్రగతి పత్రాలను అందజేశామన్నారు. పోషణ పక్వాడ్ సందర్భంగా టీచర్లు లక్ష్మి, జయమ్మ స్వయంగా తయారు చేసిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక ఆహారాన్ని ప్రదర్శించి తయారు చేసుకునే విధానం తల్లులకు వివరించారు. మున్సిపల్ వార్డు కౌన్సిలర్ రాధ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు ,బాలింతలు, చిన్నారులకు అందించే సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సమాధానం, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లిలో చలివేంద్రం ఏర్పాటు
# చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఎల్లయ్య




**కారేపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి ప్రధాన కూడలిలలో మంగళవారం చలివేంద్రాలను సర్పంచ్ పూసం ఎల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రెండు ప్రధాన కూడలిలో గ్రామ ప్రజల, రహదారి వెంట వెళ్లే ప్రయాణికుల, పాదచారుల, ప్రజల దాహార్తి తీర్చేందుకు బస్టాండ్ సెంటర్, రైల్వే గేట్ సెంటర్లో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేశాము. ప్రజలు ఈ చలివేంద్రాలని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, వార్డు మెంబర్ మోదు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కె.అనుష, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.దేవేంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్థాయి యోగా
# పోటీల్లో సింగరేణి విద్యార్థుల ప్రతిభ





**కొత్తగూడెం, ఏప్రిల్ 21 ( ప్రజాజ్యోతి )** బెంగళూరులో నిర్వహించిన నేషనల్ స్థాయి ఆన్లైన్ యోగా ఛాంపియన్షిప్ పోటీలలో సింగరేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. సింగరేణి సేవా సమితి యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా సింగరేణి వెల్ఫేర్ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు షీల్డులు, యోగా చైతన్య అవార్డులు అందజేయబడగా యోగా గురువు గుమలాపురం సత్యనారాయణకు టీం కప్ మరియు యోగా శ్రేష్ఠ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యం, క్రీడా స్ఫూర్తి మరియు భవిష్యత్‌లో ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కప్ యోగా పోటీలలో కూడా సింగరేణి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే యోగా అభివృద్ధికి కృషి చేస్తున్న గురువుకు సహకరిస్తున్న మాజీ సాహితీ డిగ్రీ కళాశాల ఏ.వో. సాయి కూడా అభినందిస్తూ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంక్షేమ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు: మేయర్



**కొత్తగూడెం, ఏప్రిల్ 21 ( ప్రజాజ్యోతి )** ‘చలివేంద్రాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని మేయర్ మూడ్ గణేష్ హెచ్చరించారు. పట్టణంలోని అన్ని కేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రస్తుతం 11 సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని అవసరమైతే మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. 60 డివిజన్లలో ఎక్కడా నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమృత్ పథకం నిధులతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# గుంటూరుపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్షల స్వీకరణ

సంగెం,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): మండలంలోని గుంటూరుపల్లి గ్రామ శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం రోజున హనుమాన్ దీక్షల స్వీకరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో హనుమాన్ అర్ధ మండల దీక్షలు చేపట్టారు.ఆలయ



ప్రధాన అర్చకులు శ్రీ కోడగండ్ల శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఉపసర్పంచ్ దండా నరేష్ తో పాటు గ్రామానికి చెందిన నాలజాల స్వామి,లౌకిక్,దామచర్ల రామరావు,ఆళ్ల ప్రకాష్,సాంబ శివ,యారాం సుబ్బారావ్,వీరేశ్,మగసాని యాకయ్య,రాఘవేంద్ర,పోక శ్రీనివాస్ రావు తదితరులు మాల ధారణ చేసి దీక్షలు తీసుకున్నారు.

**లోక కల్యాణం కోసం ప్రార్థన:**
ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాస చార్యులు మాట్లాడుతూ.. వానలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగుండాలని, రైతులందరికీ మేలు జరగాలని కోరుతూ ఈ దీక్షలు ప్రారంభించినట్లు తెలిపారు.గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# గులాబీమయమైన సంగారెడ్డి

## ఘనంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా, హట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే సంగారెడ్డి పట్టణం గులాబీ మయంగా మారింది. ముఖ్యంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పండుగ





వాతావరణం నెలకొంది. పట్టణంలోని ప్రధాన కూడళ్లన్నీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఫ్లెక్సీలు, భారీ బ్యానర్లతో నిండిపోయాయి.గజమాలలతో ఘన స్వాగతం మండలాల వారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తమ ప్రియతమ నాయకుడికి అపూర్వ స్వాగతం పలికారు. భారీ క్రేన్ల సహాయంతో గజమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణుల కేరింతల మధ్య ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భారీ కేక్‌ను కట్ చేశారు.సేవా కార్యక్రమాలతో ఆదర్శం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ఈ పుట్టినరోజున సేవా భావాన్ని చాటుకున్నారు.13వ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని సేవా దృక్పథాన్ని చాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ముగ్ధుడినయ్యానని తెలిపారు. ప్రత్యక్షంగా వచ్చి కలిసిన వారికి మరియు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీలకు సిద్ధం కండి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకుల్లో వర్గపోరు ఉంటే పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పదవిని అనుభవించాలని మంత్రి అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన ఉన్నా లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలమని.. కార్యకర్తలే ధైర్యం, స్థైర్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో సిద్ధాంతాలు, విశ్వాసం తక్కువని... అవకాశవాదం ఎక్కువన్నారు. ఎప్పుడూ శత్రువుని తక్కువ



అంచనా వేయకూడదని సూచించారు. 70 వేల ఉద్యోగాలను ప్రభుత్వం ఇప్పటికే భర్తీ చేసిందని వెల్లడించారు. ఆరోగ్య శాఖలో ఇంకో 3 నెలల్లో మొత్తం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం పథకం దేశంలో ఎక్కడా లేదని దామోదర రాజనర్సింహ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో సింగూరు ప్రాజెక్ట్‌ను టూరిజం స్పాట్‌గా మారుస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

## పాలమూరు -రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

విసిరారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 95 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని అన్నారు. నిరూపిస్తే ఇక్కడి నుంచి వెళ్లి ఇప్పుడే రాజీనామాకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంకా భ్రమల్లో ఉన్నారని.. ఆయన మాటలకు విశ్వసనీయత లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని మంత్రి తెలిపారు.

### ఔను.. లాయర్లతో మాట్లాడడానికే

# ఢిల్లీ వెళ్లా

ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరపున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే కసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు



తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

### తెలంగాణలో పెట్టుబడులకు

# అవకాశం



క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷-లక్లైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ-నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.

# మోదీ 'ఉగ్రవాది..!!



ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది అన్నాడీఎంకే-భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే నని విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారంనాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడానని, మోదీని టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ ఒకే వేదిక నుంచి ప్రచారం సాగించకపోవడంపై అడిగినప్పుడు, ఆ విధంగా చూడకూడదని, ప్రతి ఒక్కరూ ప్లానింగ్ ప్రకారమే ప్రచారం చేస్తుంటారని చెప్పారు. 'నేను ఒకచోట నుంచి ప్రచారం చేస్తే, రాహుల్ మరో చోట ఉంటారు. ఎవరు ఎక్కడ ప్రచారం చేసినా సమష్టి ఆలోచనతోనే ప్రచారం సాగుతుంది. అంతా కలిసికట్టుగా పోరాటం సాగించాం. మేము గెలుస్తాం' అని ఖర్గే సమాధానమిచ్చారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌కు ఆయన చేసిన వ్యాఖ్యలు అద్దంపడతాయన్నారు. ఆయన నోరుజారి ఈ వ్యాఖ్యలు చేయలేదని, ఉద్దేశపూర్వకంగా చేసినవేనని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిరోజూ తన ప్రసంగాల్లో ప్రధానిని నిందిస్తుంటారని, ఈరోజు రాహుల్ తరఫున మల్లికార్జున్ ఖర్గే ఆపని చేశారని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ ఒసామా బిన్ లాడెన్‌ను ఒసామాజీ అని, జకీర్ నాయక్‌ను శాంతిదూత అని సంబోధిస్తుంటుందని ఎద్దేవా చేశారు. ప్రధానిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిందించినా ప్రజలు శిక్షిస్తూనే వచ్చారని, ఈసారి కూడా ప్రజలు గట్టి సమాధానం ఇస్తారని అన్నారు.

## బెంగాల్లో తొలిదశ ప్రచారానికి తెర

సిద్ధమైంది. గురువారం జరగనున్న తొలిదశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. తొలిదశ పోలింగ్ ప్రచారపర్వం ముగిసింది. ఏప్రిల్ 23న బెంగాల్‌లో 152 నియోజకవర్గాల్లో తొలి దశ పోలింగ్ జరగనుంది.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలకు ఉపక్రమించింది. బైక్ ర్యాలీలను పూర్తిగా నిషేధించింది. రాత్రిపూట రాకపోకలను నియంత్రించడం, బైక్‌లపై ఇద్దరు వెళ్లడంపైనా ఆంక్షలు విధించింది. మంగళవారం నుంచే ఆ ఆంక్షలను అమలు చేయాలని ఎన్నికల విధుల్లో ఉండే ఆయా విభాగాలకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ నేపథ్యంలో సాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు బైకులు, స్కూటర్లను రోడ్లపైకి అనుమతించరు. వైద్యసేవలు, కుటుంబ వేడుకలు, తదితర అత్యవసర కార్యక్రమాలకు హాజరయ్యే వారిని మాత్రమే అనుమతిస్తారు. బైక్ ర్యాలీలపై పూర్తిగా నిషేధం విధించారు. పగటిపూట బైక్‌లపై ఇద్దరు వెళ్లడంపై ఆంక్షలు విధించారు. పాఠశాలలు, కాలేజీ విద్యార్థులను తీసుకెళ్లే వారికి మినహాయింపు ఇచ్చారు. పోలింగ్ రోజు కూడా ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు. ఎన్నికల వేళ ఓటర్లపై బెదిరింపులకు పాల్పడటం, పోలింగ్‌కు వెళ్లే వారికి ఆటంకం కలిగించడం, జామింగ్‌లను నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. మినహాయింపు కోరుకునే వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఇరుకుగా ఉండే వీధుల్లో నగదు, మద్యం తరలించేందుకు కొన్ని రాజకీయ పార్టీలు బైక్‌లను ఉపయోగించే అవకాశం ఉందని ఓ అధికారి పేర్కొన్నారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. పశ్చిమ బెంగాల్‌లోనూ మొదటి విడత ఎన్నికల ప్రచారానికి తెరపడింది. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బెంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడులో తుదిరోజు అన్ని పార్టీల అగ్రనేతలు ముమ్మర ప్రచారం నిర్వహించారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్.. తన నియోజకవర్గం కొళత్తూరులో చివరి రోజు ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే వారికి తానో ప్రమాదకారిని అని హెచ్చరించారు. అన్ని రంగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచే తమిళనాడు వంటి రాష్ట్రాలను శిక్షించేందుకు డీలిమిటేషన్‌పై కేంద్రం తీవ్రంగా ఒత్తిడి తెచ్చిందని ఆరోపించారు. అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ పళనిసామి పశ్చిమ తమిళనాడులో ముమ్మరంగా ప్రచారం చేశారు. అవినీతి డీఎంకే ప్రభుత్వ పాలనకు ముగింపు పలకాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ప్రధాని మోదీ, అమిత్ షా, విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సీఎం ఫడణవీస్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌లు ఆయా కూటముల తరఫున రాష్ట్రంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు.

# మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

వేశారు. నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.. ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ ఛైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారంలోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ చైర్మన్ వెంకన్న. సమ్మె చేయకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అందరూ సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నారని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. ప్రభుత్వం పిలిస్తే చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. టీజీఎస్ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం



అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967